నవతెలంగాణ

1

వరంగల్

సోమవారం నవంబర్ 11, 2024

విలువైన భూములను రింగురోడ్డుకు ఇవ్వం

- ఎమ్మెల్యే నాగరాజుకు రైతుల వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



తమ విలువైన పంట భూములను నూతనంగా చేపడుతున్న రింగ్ రోడ్డుకు ఇవ్వమని గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని ఆరేపల్లి, పైడిపల్లి గ్రామాల రైతులు స్పష్టం చేశారు. ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైడిపల్లి రెవెన్యూ గ్రామం పరిధిలో నూతనంగా చేపడుతున్న రింగ్ రోడ్డుకు తమ భూములు ఇవ్వాలంటే ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేనియెడల తమ భూములు ఇచ్చే ప్రసక్తే లేదని అన్నారు. కార్యక్రమంలో రైతులు జితేందర్, సుధాకర్, రాంరెడ్డి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

లోపాలు లేకుండా ఇంటింటి సర్వే చేపట్టాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద

నవతెలంగాణ-నర్సంపేట

ఎలాంటి లోపాలు లేకుండా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ కుల సమగ్ర సర్వే చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం మండలంలోని ఆకుల తండా గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే ఫారాలను పరిశీలించారు. సర్వే చేపడుతున్న ఉద్యోగులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రతి కుటుంబ సమాచారాన్ని ఫారంలో పేర్కొనాలని ఇందుకు కుటుంబ సభ్యులు చూపించిన ఆధారలతో ఫారంలో పేర్కొనాలని సూచించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో రామిరెడ్డి తదితర



అధికారులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలందరూ పాల్గొని సరైన సమాచారం అందించాలని కలెక్టర్ సత్యాశారద అన్నారు. ఆదివారం మండలంలోని చెన్నారావుపేట ఎస్సీ కాలనీ, ఖాదర్ పేట,అమీనా బాద్ గ్రామాలలో కులగణన సర్వే కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సత్య శారద ఇంటి ఇంటికి వెళ్లికులగణన గురించి వివరిస్తూ సర్వేలో పాల్గొన్నారు.కార్యక్రమంలో జడ్పీ సీఈఓ,ఎంపిడిఓ శ్రీవాణి, ఎంపిఓ శ్రీధర్ రాజు,పంచాయితీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

నల్లబెల్లి: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. ఆదివారం మండలంలోని రుద్రగూడెం గ్రామంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి సమర్థవంతంగా సర్వేను నిర్వహించేందుకు పలు సూచనలను చేశారు. గ్రామంలో ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి సర్వేకు సంబంధించిన ప్రొఫార్మాను పరిశీలించారు.

సమాజ మార్పుకు ప్రజా పోరాటాలే కీలకం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు రత్నమాల

నవతెలంగాణ కాశిబుగ్గ

సమాజ మార్పుకు ప్రజా పోరాటాలే కీలకమని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు నలగంటి రత్నమాల అన్నారు. ఆదివారం ఖిలా వరంగల్ పడమర కోటలో ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ శాఖ మహాసభలకు రత్నమాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇటీవల మరణించిన పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఖిలా వరంగల్ ఏరియా కార్యదర్శి సుతారి సారంగపాణి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రత్నమాల మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం



పోరాడుతున్న సీపీఐ(ఎం)కు చరిత్రలో విశిష్టమైన స్థానం ఉందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి విధానాలు సరళీకరణ, నూతన ఆర్థిక విధానాలు, పెట్టుబడిదారీ విధానాన్ని ముందుకు తెస్తూ, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసే విధంగా ఉన్నాయన్నారు. దేశంలో పేదరికం నిరుద్యోగం రైతు సమస్యలు తీవ్రమైతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో రైతుల కార్మికుల హక్కులను కాలరాసే విధంగా మోడీ ప్రభుత్వం రైతు చట్టాలను రద్దు చేసి కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చిందన్నారు. బిజెపి ఎన్నికల ప్రచారంలో యువతకు ఏట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చేసిన వాగ్దానాన్ని తుంగలో తొక్కిందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్య మించాలని పార్టీ శ్రేణులకు రత్నమాల పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గడ్డం రమేష్, పిట్ట మహేందర్, గై ఎల్లయ్య, పసునూటి వేణు, సారయ్య, ఠాగూర్ భవాని, వీరమల్లు, రాజు, రాజేష్, కొప్పుల చిన్న శ్రీనివాం పాల్గొన్నారు.

ఏరియా నూతన కార్యదర్శిగా వేణు ఎన్నిక

మహాసభల అనంతరం ఖిలా వరంగల్ ఏరియా కమిటీ నూతన కార్యదర్శిగా పసునూటి వేణును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రైతుబంధు ఆలస్యంతోనే బానోతు మైబు ఆత్మహత్య

మతుని కుటుంబానికి

రూ.25లక్షలు చెల్లించాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-వర్ధన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, కెసిఆర్ పెట్టిన పథకాలను కూడా అమలు పరచడం లేదని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని చంద్రుతండాలో అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డ బానోతు మైబూనాయక్ కుటుంబాన్ని ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయన్నారు. బానోతు మైబు నాయక్‌ది ఆత్మహత్య కాదని ప్రభుత్వం చేసిన హత్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి చేసిన మోసపూరిత వాగ్దానాలతో రైతాంగం మోసపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో నాట్లు వేయకముందే టక, టక, రైతుల ఖాతల్లో డబ్బులు పడేవని గుర్తు చేశారు. నెల రోజుల నుండి రైతులను ఇబ్బందులకు గురి చేయటం వల్ల వారు ఆందోళన చెంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మోసం చేయకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేకుంటే ప్రజలే తిరగబడి కొట్టె పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రైతు బానోతు మైబు నాయక్ కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారంతో పాటు ఇల్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పిట్టల రాజు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి కృషి

పూర్వ విద్యార్థుల సంఘం ప్రచార కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్

70 ఏళ్ల వేడుక సన్నాహక సమావేశంలో పూర్వ విద్యార్థుల ప్రకటన

నవతెలంగాణ-వరంగల్

పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామని పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రచార కార్యదర్శి మేకల అక్షయ్‌కుమార్ అన్నారు. ఆదివారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రచార కార్యదర్శి మేకల అక్షయ్‌ుమార్ అధ్యక్షతన కళాశాల 70ఏళ్ల వేడుక సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్య క్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న ఈ కళాశాలలో మౌలిక సదుపాయాలు మెరుగు పరచడానికి, కళాశాలలో



చదివే పేద విద్యార్థులను అన్నిరంగాల్లో ప్రోత్సహించడానికి తమవంతుగా కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే కళాశాల 70ఏళ్ల వేడుక నిర్వహణకు అడ్‌హక్ కమిటీ ఏర్పాటు చేసి, కార్యక్రమ విజయవంతానికి చేయాల్సిన పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా 1995-98బ్యాచ్ సివిల్ బ్రాంచ్ విద్యార్థుల తరుపున కళాశాల మహిళా వసతి గహ ప్రాంగణంలో విద్యార్థినులకు యోగా వ్యాయామానికిగాను క్రీడా కోర్టులను ఏర్పాటు చేయిస్తామన్నారు. కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయింపు ఉత్తర్వులు రావడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి కళాశాల పూర్వ విద్యార్థి ఈవీ శ్రీనివాసరావుకి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్‌కు సమావేశం ద్వారా పూర్వ విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వరంగల్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రామప్రసాద్, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కోశాధికారి నాగరా జరావు, ఏఈఈల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు దొడ్డిపల్లి కుమార్, పూర్ణ చందర్, పూదరి శ్రీకాంత్, వెంకన్న, ఆరిఫ్ ఖాన్, సామ్రాట్, శ్రీవిద్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎక్కువగా లభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని నారాయణపురం, పెద్ద తండ, బూరుగుమళ్ళ, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో



రైతులకు రూ.500 బోనస్ కల్పించి రైతులను ఆదుకునే కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. రైతులకు కాంటాలు అయిన వెంటనే రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అయితాయని చెప్పారు.ఈ ప్రాంత రైతులు ప్రైవేటు దళారుల చేతుల్లో మోసపోవద్దని చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు మోహన్ నాయక్, వీరన్న,రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, కందికట్ల అశోక్, వినయ్, స్కైలాబ్ బాబు, సొసైటీ పాలక మండలి సభ్యులు వైస్ చైర్మన్ సందెల నవీన్, లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, సిఓ పాల్గొన్నారు.

రైతులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ-ఖానాపురం

అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్యాయం చేస్తుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ నరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ.. అధిక వర్షాల వలన పత్తి పంట నష్టపోయిందని అన్నారు. ప్రభుత్వం స్పందించి సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేసి నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతుల పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ చెల్లించాలని అన్నారు. రైతు భరోసాను అమలు చేసి పూర్తిస్థాయిలో రుణమాఫీ రైతులకు కల్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్రను పోషిస్తూ, రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. సమావేశంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు నాగార్జున్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు షేక్ మౌలానా, షేక్ మస్తాన్, జాటోత్ బాలు, గుడిపూడి



నాగేశ్వరరావు, మహమ్మద్ అజార్,మచ్చిక అశోక్, శ్రీనివాస్, జాటోత్ రమేష్, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, సొంటి లక్ష్మణ్, మాజీ సర్పంచులు భూక్య వెంకన్న, సుమన్, పోతరాజు కట్టయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ ముద్దసుల సంపత్, అంగిరేకుల నాగరాజు అశోక్ నగర్ యూత్ అధ్యక్షులు నోముల నరేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు సత్వర న్యాయమే లక్ష్యం

నవతెలంగాణ-నెక్కొండ



గిరిజనతండాలు, ఆవాసాల్లో గిరిజన మహిళలు, గిరిజనులపై జరిగే దాడులను అఘాయిత్యాలకు కారకులకు తగిన శిక్ష పడేలా బాధితులకు న్యాయం సత్వర న్యాయం జరిగేలా తనవంతు న్యాయ పోరాటం చేస్తానని గిరిజన ముద్దుబిడ్డ, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది మాలోతు వెంకన్న అన్నారు. శాతవాహన యూనివర్సిటీలో ఇటీవల ఎల్ఎల్‌బీ పూర్తి చేసుకున్న వెంకన్న హైకోర్టులో న్యాయ వాదిగా ప్రమాణ స్వీకారం చేసి విలేకరులతో మాట్లాడారు. గిరిజన సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తున్నామని, ఏ గిరిజన బాలికలపై అత్యాచారం, అఘయిత్యం జరిగిన ప్రశ్నించడంలో ముందుంటామన్నారు. తను చేస్తున్న పోరాటాన్ని చూసి లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు జాటోతు కిషన్‌నాయక్ , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్‌లు తనను ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. గిరిజనల పట్ల ప్రశ్నిస్తూనే తమ గ్రామ సమస్యల మీద రాజకీయంగా ఎక్కడ అన్యాయం జరిగినా పై అధికారుల దష్టికి తీసుకెళ్తూ న్యాయం కోసం పోరాటం చేస్తున్నానని, గిరిజన బిడ్డల సమస్యలు తరపున వచ్చే కేసు లను ఉచితంగా వకాలాత్ చేస్తానన్నారు. మండల నేతలతో పాటు గిరిజన తండా ప్రజలు హర్షం వ్యక్తం చేసి వెంకన్నను అభినందించారు..

బాధిత కుటుంబాలకు చల్లా పరామర్శ

నవతెలంగాణ-సంగెం



మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన రాజాలు శనివారం గుండెపోటుతో అకాల మరణం చెందడం జరిగింది. విషయం తెలిసిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదివారం రాజాలు పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.వారి ఆత్మకుశాంతి చేకూరాలని, వారి కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు జీవన్‌గౌడ్, వేల్పుల ప్రేమ్‌సాగర్‌లను చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, గూడ సుదర్శన్‌రెడ్డి, పసునూరి సారంగపాణి, పూజారి గోవర్ధన్, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీమా డబ్బులు ఆందజేత

నవతెలంగాణ-సంగెం



మండల కౌండిన్య పరపతి సంఘం సభ్యుడు షాపురం గ్రామానికి చెందిన కత్తి ఎల్లగౌడ్ మృతి చెందగా మృతిడి కుటుంబ సభ్యులకు బీమా కింద సంఘం నిబంధనల మేరకు రూ.10000 (పదివేలు) అందించారు. ఈ కార్యక్రమంలో పరపతి సంఘం మండల ప్రతినిధి గుళ్ళపల్లి ఉమెందర్‌గౌడ్, షాపూర్ గ్రామ ప్రతినిధి మచ్చ వెంకటయ్య గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ సట్ల రాజు గౌడ్, గవిచర్ల గ్రామ ప్రతినిధి గుళ్ళపల్లి శ్రీనివాస్‌గౌడ్, రాంచంద్రపురం గ్రామ ప్రతినిధి కత్తి రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు 'నన్నపునేని' ఘన స్వాగతం

నవతెలంగాణ-కాశిబుగ్గ



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం హనుమకొండ పర్యటనకు వచ్చిన సందర్భంగా తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కార్యకర్తలతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ నుండి హనుమకొండకు వస్తున్న కేటీఆర్‌కు మాజీ ఎమ్మెల్యే నరేందర్ కరుణాపురం వద్ద పూలబోకే అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కరుణాపురం నుండి హనుమకొండ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్లి రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ బాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ

నవతెలంగాణ-పర్వతగిరి



యువతీ యువకులు తప్పనిసరిగా ఓటర్ నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ తెలిపారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని హైస్కూల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్‌ను ఆమె పరిశీలించారు. గత రెండు రోజులుగా 18సంవత్సరాలు నిండిన యువతి యువకుల నుండి దరఖాస్తులు తీసుకుంటున్న బూత్ లెవెల్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ టి వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఆర్ఐ భారతి, బీఎల్‌ఓలు కరుణాకర్, అరుణదేవి, శోభారాణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

యువతీ యువకులు తప్పనిసరిగా ఓటర్‌గా నమోదు చేసుకోండి

18 ఏండ్లుపై బడిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటర్‌గా నమోదు చేసుకోవాలని రెవెన్యూ ఆర్ఐ కస్నానాయక్ తెలిపారు. మండలంలోని ఏనుగల్లు హైస్కూల్లో ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించారు. గత రెండు రోజులుగా 18ఏండ్లు నిండిన యువతీ,యువకులు నుండి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో బూతు లెవల్ అధికారులు యాకస్వామి, అనిత, రేణుక కాంగ్రెస్ పార్టీ గ్రామ ముఖ్య నాయకులు మాసాని యాకూబ్, ఉడతల కృష్ణ, మాసాని భాస్కర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 7, 11వ వార్డులలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తనిఖీ చేశారు. ఎన్యుమరేటర్లు సర్వే చేసే నమూనాను పరిశీలించి వారికి వచ్చే సమస్యలను అడిగి తెలుసుకున్నారు సందర్భంగా సర్వే బృందానికి పలు సూచనలు అందించి సక్రమంగా పూర్తి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి. సుధీర్ కుమార్,రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ఆసిఫ్ , ఎన్యుమరేటర్ సూపర్ వైజర్ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పర్వతగిరి : కులగణన కుటుంబ సమగ్ర సర్వేను ప్రతీ ఎన్యుమరేటర్ సమర్ధవంతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ ఆదేశాలు జారీ చేశారు. పర్వతగిరి మండల కేంద్రంలో ఆదివార నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేకు సంబంధించి ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ టి వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఆర్ఐ భారతి, కారోబార్ కరుణాకర్ జీ పి సిబ్బంది , ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

ఈ నెల 17న సీపీఐ(ఎం) ప్రథమ మహాసభ

నవతెలంగాణ-చెన్నారావుపేట



ఈ నెల 17న జరిగే చెన్నారావుపేట ఏరియా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నమిండ్ల స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బిల్ల భూపాల్‌రెడ్డి, మొగులూరు శారద,పరికి మధుకర్, ఏనుగుతల నరేష్, జన్ను రమేష్, చీనూరి యాకన్న పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ ట్రై సైకిల్, ఆర్థికసాయం

నవతెలంగాణ-వర్ధన్నపేట



మండలంలోని ఇల్లంద గ్రామంలో నిరుపేదలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయంతో పాటు వికలాంగుడికి ఎలక్ట్రిక్ ట్రై సైకిల్‌ను అందించారు. ఇల్లంద గ్రామంలో వికలాంగుడు దొరగాల నర్సయ్యకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ వెహికల్, మట్టపల్లి రాకేష్ అనారోగ్యంతో బాధ పడుతున్న అతన్ని పరామర్శించి, ఎస్ఆర్ఆర్ అధినేత,బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు బేతి సాంబయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సంధి దేవేందర్‌రెడ్డి, సారయ్య, కోలా సంపత్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- చెన్నారావుపేట



మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో 2003-2004లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం దివంగత ఉపాధ్యాయులు తాళ్లపెల్లి కృష్ణ, విజేందర్‌గౌడ్, బాలకృష్ణ మిత్రుడు వీరేందర్‌లకు 2నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, హరి ప్రసాద్, సత్య కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, బిక్షపతి, సాంబయ్య, సంతోష్, నరసయ్య, సాంబయ్య, శౌరి అసంతీన, సంగీత, విజయ, మంజుల, కల్లెపు సతీష్, కెంచ అనిల్, వల్ల వేణు,పులిచేరు రాజేందర్, గాదగోని రాజు,ఎడ్ల రాజిరెడ్డి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంటిలో చోరీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి బంగారంతో పాటు వెండి ఎత్తుకెళ్లిన ఘటన శనివారం ఏనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీనివాస కాలనీలో చోటుచేసుకుంది. ఏనుమాముల సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. 100ఫీట్ల రోడ్డులోని శ్రీనివాస కాలనీకి చెందిన యాకుబ్‌పాషా వాటర్‌ప్యూరిఫై వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో శనివారం తన భార్య పిల్లలతో కలిసి ఉదయం బయటికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని ఐదున్నర తులాల బంగారం, అరకిలో వెండిని గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాషా ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఏనుమాముల సీఐ రాఘవేందర్ తెలిపారు. సీఐ, ఎస్సై శ్రీకాంత్ ఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం సాయంతో నేర స్థలాన్ని పరిశీలించారు.

పేర్వారం కవితకు డాక్టరేట్

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అనంతారంకు చెందిన పేర్వారం కవితకు డాక్టరేట్ లభించింది.హైదరాబాదులోని చైతన్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీకి చెందిన పేర్వారం కవిత సింథసిస్ అండ్ బయోలాజికల్ స్టడీస్ ఆన్ ఆక్సిజన్, నైట్రోజన్ కంటైనింగ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్ అనే అంశంపై ప్రొఫెసర్ ఎస్. కవిత పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకుగాను, పీహెచ్‌డీ పట్టా పొందినట్లు ప్రకటించారు. చైతన్య డీమ్డ్ టూ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి చేతుల మీదుగా పిహెచ్డి అందుకుంది. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి, డీన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ క్రిస్టోఫర్, రిజిస్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రానికి చెందిన వర్ధినేని వెంకటేశ్వరరావు ఆదివారం మరణించగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనిల్‌రావు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్‌రావు, సునీల్‌రావు, కంటెం సుధాకర్, సురేందర్‌రావు, బొట్ల వెంకటేశ్వర్లు, బొట్ల కనకరాజు, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్‌కు షోకజు నోటీసు

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని మూడుచెక్కలపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆదివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి ప్రధానో పాధ్యాయుడు వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి విద్యార్థులకు సమయానికి భోజనం అందించాలని ఉద్దేశంతో ఆశ్రమ పాఠశాలకు (స్టీమ్ ఇంజన్) ఆవిరి యంత్రాన్ని అందించగా నిరుపయోగంగా ఉంచడాన్ని గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంటశాలలో, డైనింగ్ హాలును శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పాఠశాలలోని ల్యాబ్ పరిశీలించి ఎటువంటి సామాగ్రి లేకపోవడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. పాఠశాలలోని ఫిర్యాదుల పెట్టె అందుబాటులో లేకుండా స్టోర్ రూమ్‌లో పడేయడం వల్ల విద్యార్థులకు తలెత్తే సమస్యలు ఎలా తెలుస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, వార్డెన్ వీరమ్మను అడిగి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్‌కు షోకాజు నోటీసులను అందించాలని అధికారులకు తెలిపారు. విద్యార్థులకు పాఠశాల నిర్వహణపై పలు సూచనలు తెలిపి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామిరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి గోవింద రాజన్, తహసిల్దార్ ముప్పు కృష్ణ, పాఠశాల సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని మనుగొండ గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠ శాలలో 2003-04 ఏడో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు అదే పాఠశాలలో తిరిగి 20ఏండ్ల తర్వాత ఆదివారం పిల్లా పాపలతో పాటు కలుసుకున్నారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని తోటి మిత్రులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ-ఎలకతుర్తి
కార్యకర్తలకు ఎళ్లప్పుడూ అండగా ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి గాయాలైన నేపథ్యంలో హుజురాబాద్ వెళుతూ ఎలకతుర్తి బస్టాండ్ కూడలి వద్ద ఆగారు. ఆయనకు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడారు. కార్యకర్తలు అధైర్యపడొద్దని, రాబోయే కాలం మనదేనని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ చైర్మన్ రామకష్టారావు, మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నగేష్, మహేందర్, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత
రూ.30వేల నగదు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని పెద్దకోడేపాక గ్రామానికి చెందిన పైండ్ల చంద్రకళ భర్త శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న ఆమెతోపాటు 2005-06 పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆమె ఇంటికి వెళ్లి శ్రీనివాస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, రూ.30వేల నగదు ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాసి శ్రావణ్ కుమార్, రంగు రాజేష్, కోగీల సుమన్, పైండ్ల భానుచందర్, పథ్వీరాజ్, కరుణాకర్, కొండ పావని, నాగమణి, స్పందన, సౌజన్య, మమత, స్రవంతి, నవత, దేవేంద్ర, శ్రీవాణి పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు మెంబర్‌ను కలిసిన శ్యామ్‌సుందర్



నవతెలంగాణ-సుబేదారి
టిటిడి బోర్డు మెంబర్ నర్సిరెడ్డిని టీడీపీ జిల్లా నాయకులు శ్యాంసుందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిటిడి బోర్డు మెంబర్ నల్లారి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో కుసుమ శ్యాంసుందర్, మాడగాని మనోహర్, తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి సభ్యత్వం తీసుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబానికి 'దొమ్మాటి' పరామర్శ



నవతెలంగాణ-ఆత్మకూరు
మండలంలోని పెంచికలపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ మందపల్లి ప్రసాద్ తండ్రి రాజమల్లయ్య మృతి చెందగా ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాజమల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వెంట ఆత్మకూర్ మండల మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్, కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి ఎంఏ గఫూర్, నీరుకుళ్ల గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు, పెంచికల పేట గ్రామ అధ్యక్షులు ఎగితే లింగయ్య, మాజీ ఎంపీటీసీ కొర్నేల్, సత్యనారాయణ మానగాని రాజు, మందపల్లి శ్రీనివాస్, మందపల్లి సుధాకర్, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు 'జంగా' ఆశీర్వాదం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ
కాజీపేట మండలం 47వ డివిజన్ బాలాజీ నగర్ కాలనీకి చెందిన కాలనీ సొసైటీ మెంబర్ రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ రాజారపు యాదగిరి కుమారుడు రాజారపు రంజిత్-సాహితీల రిసెప్షన్ వేడుక మడికొండలోని కరిష్మా గార్డెన్స్‌లో ఆదివారం జరిగింది. ఈ వేడుకకు ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందెల విజయ్‌కుమార్, పిఎస్ఎస్ మాజీ చైర్మన్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, గంగుల రాజిరెడ్డి , సురేందర్, చిన్న, వస్కుల రవి, రాజు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం



నవ తెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం హనుమకొండ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా కాజీపేట బాపూజీనగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ద్విచక్ర వాహనాలపై బైక్ ర్యాలీతో బాబుజి నగర్ సెంటర్ కాజీపేట్ చౌరస్తా ఫాతిమా నగర్ చౌరస్తా వడ్డేపల్లి చౌరస్తా మీదుగా హనంకొండ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకు మాజీ చీఫ్ విప్ బి ఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్భాస్కర్ అధ్యక్షతన బైక్ ర్యాలీ నిర్వహించి కేటీఆర్‌కి ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్, ఎండీ అఫ్జల్ ,సుంచు కష్ణ ,పాలడుగుల శివ ,సుంచు అశోక్, దువ్వ కనుకరాజు, బేధారకోట రంజిత్, కొండ్ర శంకర్, మర్యాల కృష్ణ, బరిగేలా వినయ్, మతిన్, సుంచు రఘురాం, బొల్లె కుమార్, కుమ్మరి రాజ్‌కుమార్, గబ్బేట కరుణ్, ఎండీ సోని, ఎస్ కె మహుముద్, పిట్టల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు మంత్రి 'పొన్నం' ఆశీర్వాదం



నవతెలంగాణ-ఎల్కతుర్తి
ధర్మసాగర్ మండల్ సోమదేవరపల్లికి చెందిన ప్రవీణ్‌గౌడ్, ఎలక తుర్తి మండలంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన స్వప్నశ్రీ వివాహం మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమానికిబీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని సిద్ధాపురం గ్రామ హైస్కూల్లో 2003-2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లా డుతూ భవిష్యత్తులో ఉన్నంతంగా ఎదగాలని ఆకాంక్షించారు. 20ఏండ్ల తర్వాత తమను పిలిచి సన్మానించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబురావు, ఎల్లయ్య, కుమార్, మంజు, భార్గవి, కిరణ్మయి, ప్రతాప్, సుదర్శన్, పూర్వ విద్యార్థులు సారంగపాణి, శేఖర్, జట్టి రాజేందర్, నిరంజన్, శైలేందర్, పాషా, నగేష్, బిక్షపతి, శ్యామ్, నవకృష్ణ, అనిత, అరుణ, రమ, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐటీలో ముగిసిన టెక్నో జియాన్-24

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఎన్ఐటి వరంగల్ టెక్నో జియాన్-24 మూడోరోజు ఆదివారం ముగిసింది. ఈ ఏడాది టెక్నో జియాన్24 సందర్భంగా దాదాపు 58ఈవెంట్‌లు, అతిథి ఉపన్యాసాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించారు. చివరి రోజు విద్యార్థులు టెక్నో జి అండ్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని అనేక ఈవెంట్లు నిర్వహించారు. వారి అనుభవాలను పంచుకున్నారు.ఇందులో వోల్టేజ్ వోర్టెక్స్, ప్రోడక్ట్ లాంచ్, లాబ్రింత్, చాక్లెట్ డిస్పెన్సర్, మెకానికల్ కిట్ అసెంబ్లీ, వండర్ కాస్మోస్, సెల్యూషన్‌జి, ఈగేమ్స్ ఈవెంట్లను నిర్వహించారు. టెక్నోజియాన్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఎన్ఐటీ వరంగల్ విద్యార్థులకు డీజే నైట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. టెక్నోజీయాన్ కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

రాజకీయమైన వదిలేస్తా కానీ..
బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాత్రం వదిలిపెట్టా

బీఆర్ఎస్ 10ఏళ్లలో ప్రళయలు సృష్టిస్తే 10నెలలుగా ప్రక్షాళాన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి, భవనం కట్టుకుని కనీసం పన్ను కట్టలేని కార్యాలయంలో కూర్చొని ప్రభుత్వాన్ని నిందిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాటలకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఆదివారం హనుమకొండ డీసీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాటాడారు. చోరీ బాబా డజనన్ లెక్క మళ్లీ ప్రజలను మోసం చేయడానికి బయలుదేరారని ఎద్దేవా చేశారు. 'కేసీఆర్ కుటుంబం పదేండ్లు ప్రజల సొమ్మును దోచుకుతిందని, ఉన్నత చదువులు అని చెప్పుకునే నువ్వు నీ భాషే నీ సంస్కారాన్ని తెలుపుతుందని విమర్శించారు. ముఖ్యమంత్రితో మాట్లాడే పద్ధతి భాష నేర్చుకోవాలని, అధికారం పోయిన నీ భాష మారలేదు, యాస మారలేదు' అని తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ పదేండ్లలో ప్రళయాలు సష్టిస్తే 10నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్షాలన చేస్తుందని తెలిపారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నటనకు ఆస్కార్ తప్పకుండా ఇవ్వాలన్నారు. 'నువ్వు కూర్చొని మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ పార్టీ భవనానికి ఇంటి పన్ను కడుతున్నారా కేటీఆర్ అని ప్రశ్నించారు.కార్యాలయ నిర్మాణ అనుమతులు ఉన్నాయా, నేను రాజకీయాల నుంచి అయిన తప్పుకుంటా కానీ బీఆర్ఎస్ భవనాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వదలను' అని ఘాటుగా స్పందించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా మూసి నదికి పునర్జీవనం తెస్తున్న ప్రభుత్వంపై అవాక్కులు చేయడం హేయమైన చర్య అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దేశ విదేశాల్లో ఉన్న వాళ్లను రప్పించి చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఎందుకు ప్రజలకు చూపించడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆనంద్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ రాజాలి, పోతుల శ్రీమాన్, మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్లు అబూబాకర్, బోడ డిన్నా, మాధవిరెడ్డి, నాసిమ్ జహన్, ఏనుకొంటి నాగరాజు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, కట్ట రఘుపాల్‌రెడ్డి, రహీమున్నిసా, వీసం సురేందర్‌రెడ్డి, వీరమల్ల రంజిత్‌రెడ్డి, మారుపాటి వంశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

తేడా వస్తే... జైలుకే...

రైస్ మిల్లర్లు ధాన్యం తూకంలో కోతలు విధిస్తే మిల్లులు సీజ్

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-శాయంపేట
రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తుండగా నిర్వాహకులు ఎక్కువ తూకం వేసిన, లారీలు సమయానికి రాకపోయినా, మిల్లర్లు ధాన్యం తూకంలో కొలతలు విధించిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటామని, తేడా వస్తే జైలుకే పంపిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. మండలంలోని నేరేడుపల్లి, హుస్సేన్ పల్లి, శాయంపేట, మాందారిపేట, పెద్దకోడపాక గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే జిఎస్ ఆర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 17 లోపు తేమ శాతం ఉండి, ధాన్యాన్ని తూర్పాల బట్టి ఉంటే 40కిలోల 650 గ్రాములు మాత్రమే నిర్వాహకులు తూకం వేయాలని, ఎక్కువ తూకం వేస్తే నిర్వాకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం తూకం వేశాక ట్రక్ షీట్ జారీ చేస్తే రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని అన్నారు. రైతులు కూడా ధాన్యాన్ని తూర్పార బట్టి 17 శాతం లోపు తేమ ఉండేలా చూసుకోవాలని, ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ తో శుభ్రం చేయకపోతే నిర్వాహకులు కోతలు పెట్టాలని అన్నారు. ధాన్యం రవాణాకు లారీలు సమయానికి రాకపోతే కాంట్రాక్టర్‌ను తొలగిస్తామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు పై కలెక్టర్, సివిల్ సప్లై డీఎం, డీఎస్ఓ, లారీ కాంట్రాక్టర్, రైస్ మిల్ యూనియన్‌తో సమావేశం పెట్టి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. రైస్ మిల్లర్లలో తూకంలో తేడాలు వస్తే మిల్లు సీజ్ చేసి, లైసెన్స్ రద్దు చేస్తామని, మళ్లీ రీఓపెన్ చేసేది లేదని, వడ్లు ఇవ్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసాని చంద్ర ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, డైరెక్టర్లు వైద్యుల వెంకటరాజిరెడ్డి, శానం కుమారస్వామి, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, ఏవో గంగాజమున, ఏపిఎం శ్రీధర్‌రెడ్డి, ఏఈ చందులాల్, నాయకులు చిందం రవి, సమ్మిరెడ్డి, భాస్కర్, రమేష్, బిక్షపతి, రాజేందర్, మార్కండేయ, కట్టయ్య, శాంత పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్

కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-ఎల్కతుర్తి
రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, రుణమాఫీకి అర్హులైన రైతులకు రుణమాఫీ ఇంకా కాలేదనికేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కంటే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా 1700 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని, 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని టార్గెట్ పెట్టుకున్న ప్రభుత్వం కొనుగోళ్లలో అలసత్వం వహిస్తుందని మండిపడ్డారు. రైతులు ఇప్పటికే దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కేంద్రం మద్దతు ధర 2300 రూపాయలు ఇస్తే రాష్ట్రం 500 రూపాయలు బోనస్ ఇస్తామని తెలిపి మాట తప్పుతుందని అన్నారు.తప్పకుండా సన్నా వడ్లతోపాటు అన్ని రకాల ధాన్యానికి బోనస్ అందించాలని డిమాండ్ చేశారు

కేంద్ర ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేస్తే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగేది కాదు కానీ రైతులను మోసం చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తాలూ, తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ముఖ్యమంత్రి పాదయాత్ర కొనుగోలు కేంద్రాలు ఉన్నచోట చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని లేకుంటే తప్పకుండా ప్రజల తిరుగుబట్టు తప్పదని హెచ్చరించారు. మండలంలోని రంగయ్యపల్లిలో ఇటీవల ఇంటిపై పిడుగుపడి ఆస్తి నష్టం వాటిల్లిన అరుణ్ కుటుంబాన్ని, చింతలపల్లిలో గుండెపోటుతో మరణించిన జర్నలిస్టు హింగే అశోక్ కుటుంబాన్ని, దామెర గ్రామంలో బిజెపి కార్యకర్త టాగూర్ శ్యామ్‌సింగ్ కుమారుడు తేలు కుట్టి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కేంద్రమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మండల పార్టీ అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, సీనియర్ నాయకులు జన్నపరెడ్డి సురేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఫేక్ న్యూస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

జర్నలిజం విభాగధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
సమాజంలో సోషల్ మీడియా ద్వారా ఫేక్ న్యూస్ ఎక్కువగా వస్తున్నదని, రిపోర్టర్లు ఫేక్ న్యూస్ పట్ల అప్రమత్తంగా ఉండి వాస్తవాలను నిర్ధారించుకొని నిజమైన వార్తలను పాఠకులకు అందించాలని జర్నలిజం విభాగధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ సూచించారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని సిడిఓఈలో గల జర్నలిజం విభాగంలో ఫ్యాక్ట్ చెకింగ్ ఆఫ్ ఫేక్ న్యూస్ (తప్పుడు వార్తల పై వాస్తవ తనిఖీ) అనే అంశంపై సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రభుత్వాలే మారుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ గోపగాని సప్తగిరి జర్నలిజం విద్యార్థులకు వాస్తవమైన వార్తను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించారు. వెబ్ ప్రపంచాన్ని తప్పుడు సమాచారం ముంచెత్తివేస్తోందని.. సమాజానికి ఇదో సవాల్ గా మారిందని గూగుల్ న్యూస్ ఇనిషియేటివ్ ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ సప్తగిరి గోపగాని తెలిపారు. తప్పుడు వార్తలను నివారించడానికి గూగుల్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఫ్యాక్ట్ చెకింగ్‌కి సంబంధించిన టూల్స్ వినియోగించుకోవడం ద్వారా సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ న్యూస్ ని అరికట్టవచ్చని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులకు ఫ్యాక్ట్ చెకింగ్ పై సప్తగిరి అవగాహన కల్పించారు. ఫేక్ న్యూస్ కనిపెట్టడానికి.. వాటి మూలాలు కనుక్కోవడానికి అవసరమైన పలు టూల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ శంకర్, డాక్టర్ చిరంజీవి, జర్నలిజం మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షిటర్లందరినీ ఆదివారం పోలీస్ స్టేషన్ పిలిపించి వారికి ఏసీపీ దేవేందర్‌రెడ్డి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించినా ఊరుకునేది లేదని, భూతగాదాల్లో తలదూర్చవద్దని, సరైన నడవడికతో ప్రవర్తన మార్చుకోవాలన్నారు. లేకుంటే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు. కౌన్సిలింగ్ రాని రౌడీషీటర్ల పేర్లు ఐడెంటిఫై చేసుకొని మరోసారి కౌన్సెలింగ్ ఇస్తామని హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు.

ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన ఫైనాన్స్ చైర్మన్



నవతెలంగాణ-హసన్‌పర్తి
హసన్‌పర్తి మండలం చింతగట్టు రింగ్‌రోడ్డు ప్రక్కన తిరునారాయణాపురం స్వప్న కృపాసాగర్ దంపతులచే నిర్మించిన వినాయక మినీ ఫంక్షన్‌హాల్‌ను ఆదివారం రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రారంభించారు. ఫంక్షన్ హాల్ నిర్వాహకులు రాజయ్యతో పాటు స్థానిక కార్పొరేటర్ జక్కుల రజితను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం రాలేదని నిరుత్సాహం చెందకుండా తమకు అందుబాటులో స్వయం ఉపాధి చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారు వివాహాది, సామాజికపరమైన సమావేశాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రద్దీగా ఉండే రోడ్డును ధ్వంసం చేయడం అమానుషం



నవతెలంగాణ-ధర్మసాగర్
నిత్యం రద్దీగా ఉండే రోడ్డును జెసిబితో తవ్వించి ప్రయాణీకులను ఇబ్బంది పెట్టడం అమానుషమని పదో వార్డు మహిళ సభ్యురాలు కుడికాల రమ మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలోని పదవ వార్డులో ప్రధాన రహదారని దాదాపు రెండు ఫీట్ల లోతు కాంక్రీట్‌తో వేసిన సిసి రోడ్డును ఎలాంటి అనుమతులు జెసిబితో తవ్వించడంపై ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కాలనీవాసులు విలేకరులతో మాట్లాడుతూ మాజీ వార్డు సభ్యుడు చల్లా శ్రీనివాస్ తన గృహ నిర్మాణం కోసం ప్రధాన రహదారిని అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే జెసిబితో తవ్వించి ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంపై స్థానిక కార్యదర్శిని, కరోబార్‌కు లిఖితపూర్వకంగా అర్జీ పెట్టుకున్నప్పటికీ సమాచారం లేకుండా నిమ్మకునీ రెత్తినట్టు వ్యవహరించడం సమంజసం కాదన్నారు. వెంటనే మాజీ వార్డు సభ్యులు చల్లా శ్రీనివాస్‌రెడ్డిపై, అతనికి సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

రోడ్డును పరిశీలించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గంగారం శ్రీనివాస్

ధ్వంసమైన రోడ్డును ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గంగారం శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు డ్యామేజ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు మహిళా సభ్యురాలు కుడికాల రామ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బొడ్డు శాంతి సాగర్,మండల నాయకులు చిలక రాజు, మహేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గుర్రపు రమేష్, గుర్రపు దినేష్, గుర్రపు వేణు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన విక్టరీబాబు
నియోజకవర్గ బాధ్యతల కోసం వినతి



నవతెలంగాణ-హసన్‌పర్తి
హసన్‌పర్తి మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగాల విక్టరీ బాబు మాజీ సీఎం కేసీఆర్‌ను గజ్వేల్‌లో ఆయన ఫామ్‌హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు.వర్ధన్నపేట (ఎస్సీ రిజర్వ్) నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భాద్యతలు తనకు అప్పగించాలని కేసీఆర్‌ను కోరినట్టు విక్టరీబాబు తెలిపారు. దీనికి కేసీఆర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

రోడ్డుపై గుంతలు పూడ్చివేత




నవతెలంగాణ-దామెర
దామెర పోలీస్‌స్టేషన్ పరిధిలో దామెర నుండి పరకాల వైపు రహదారిలో గల పులుకుర్తి గ్రామ సమీపంలోని రహదారిపై భారీగా గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులను గుర్తించి దామెర ఎస్సై కొంక అశోక్ జెసిబి సహాయంతో గుంతలను పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రయాణికులు రహదారి నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని సూచించారు. గుంతలను పూడ్చి వేసిన ఎస్ఐని పులుకుర్తి గ్రామస్తులు, ప్రయాణికులు అభినందించారు.

మనిషిని వికసింపచేసేదే విద్య
అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ
మనిషిని బహిర్గతంగానూ, అంతర్గతంగానూ వికసింపచేసేదే నిజమైన విద్య అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి (నవంబర్ 11) సందర్భంగా జరుపుకునే జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ దేశ విద్యారంగ బలోపేతానికి వారు అందించిన సేవలను మంత్రి స్మరించుకున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్వీర్యమైన విద్యారంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దుతున్నదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యారంగంలో ప్రమాణాలను పెంచడం, ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దేందుకుగాను నూతన క్రీడా పాలసీ త్వరలోనే రూపుదిద్దుకోనున్నదని తెలిపారు.

సర్వే ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీఓ



నవతెలంగాణ-హసన్‌పర్తి
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను హసన్ పర్తి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మండలంలోని సిద్దాపూర్, అర్వపల్లి గ్రామాలలో ఆదివారం పరిశీలించారు.ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్ కు ఇంటి సభ్యులు పూర్తి వివరాలు అందించి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,సూపర్వైజర్ ఫాజిల్, ఎన్యూమరేటర్ గుర్రం శ్రీనివాస్,సిద్దాపురం, అర్వపల్లి పంచాయతి కార్యదర్శులు మేడ యాదగిరి పాల్గొన్నారు.

'బాధిత కుటుంబాలకు అండగా ఉంటా'



నవతెలంగాణ-రాయపర్తి
మండలంలోని బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ సంఘం నాయకుడు ఐత సంపత్ తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. తదుపరి మోరిపిరాల గ్రామానికి చెందిన వికలాంగుడు సిరిమల్ల నాగరాజుకు, వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన వికలాంగుడు దొరగాల నర్సయ్యకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ అందజేశారు. మట్టపల్లి రాకేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. అంగ వైకల్యంతో బాధపడుతున్న వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రైసైకిల్ నిరంతరం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్, నాయకులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులో గుడాడి కాపులను చేర్చొద్దు

మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొడ్డు సదానందం

నవతెలంగాణ-టేకుమట్ల



మున్నూరు కాపులల్లో గుడాడి కాపులను చేర్చొద్దని మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొడ్డు సదానందం కోరారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కుల గుడాడి కాపులు కూడా మున్నూరు కాపులేనని, కానీ, కులగణన అధికారులు మున్నూరు కాపులు కాదని తెలుపుతున్నారని అన్నారు. గుడాడి కాపులు ఆర్థికంగా ఎదిగి ఓసి జాబితాలో ఉన్నారని, పై చదువులోనూ ముందంజలో ఉన్నారన్నారు. మున్నూరు కాపులకు రావాల్సిన ఉద్యోగాలు గుడాడి కాపులకు వచ్చే అవకాశం ఉన్నదని ఆరోపించారు. మున్నూరు కాపులలో గుడాడి కాపులను చేర్చొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు, మాజీ సర్పంచ్ మోతే రాజమౌళి, దావు రఘు, తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పీఈటీపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ మండల నాయకులు భరత్

నవతెలంగాణ -ములుగు

మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పీఈటీపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు దీగొండ భరత్ డిమాండ్ చేశారు. మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థులను ఇష్టానుసారంగా కొడుతున్న పీఈటీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఏమన్నా జరిగితే బాధ్యత ఎవరని ప్రశ్నించారు. పాఠశాలలో పూర్తిస్థాయిలో ఫ్యాన్లు, బాత్రూం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులను కొడుతుంటే ప్రిన్సిపల్ ఏం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రిన్సిపల్, పీఈటీలపై చర్యలు తీసుకోవాలని పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

రైతుకు భరోసా ఏదీ ?



యాసంగి సాగుకు సమాయత్తం
పెట్టుబడి సాయం ఊసెత్తని ప్రభుత్వం
ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వానాకాలం సీజన్ ముగిసింది. యాసంగి వచ్చింది. అయినా ప్రభుత్వం రైతు భరోసా అందక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 22వేల ఎకరాల వ్యవసాయ భూములు ఉండగా, ఏటా 18వేల పైచిలుకు ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. కాగా గత ప్రభుత్వం 2018 వానాకాలం నుంచి 2023 యాసంగి వరకు వరుసగా 12 సార్లు పెట్టుబడి సాయం అందించింది. సీజన్ ఆరంభానికి ముందే రైతుబంధు ఇవ్వడంతో సకాలంలో రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకొని పంటలు సాగు చేశారు. 2018 వానాకాలంలో పథకాన్ని ప్రారంభించి 2018 వరకు ఎకరాకు రూ. 4 వేల చొప్పున, ఏడాదికి రూ.8 వేల పెట్టుబడి సాయం అందించారు. అయితే 2019 వానాకాలం సీజన్ నుంచి ఎకరాకు రూ. 5వేల చొప్పున ఏడాదికి ఎకరాకు రూ. 10 వేలు అందించారు. 2023 యాసంగి వరకు గత ప్రభుత్వం మండలానికి 8,664 మంది రైతులకు రూ.9,49,75,265 కోట్లు రైతుబంధు రూపంలో రైతులకు అందజేసింది. కాగా గతేడాది డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది. ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి రాగానే రైతుభరోసా ఎకరాకు రూ. 7,500 చొప్పున, ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. కాగా అధికారంలోకి వచ్చి సుమారు 11 నెలలు కావొస్తున్నా పెట్టుబడి సాయం అందించలేదు. ఇప్పటికే వానాకాలం సీజన్ గడిచిపోయింది. యాసంగి సీజన్ రానే వచ్చింది. వ్యవసాయశాఖ అధికారులు సాగు అంచనా సైతం ఖరారు చేశారు. కానీ పెట్టుబడి సాయం అందని పరిస్థితి నెలకొంది. వానాకాలం సీజన్లో ఎలాగు ఇవ్వలేదు. కనీసం ఈ యాసంగికైనా పెట్టుబడి సాయం అందుతుందా..? అంటూ రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ గందరగోళంగా మారింది. ఏ ప్రాతిపాదిక రుణమాఫీ ఇచ్చారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పింది. కానీ లేనిపోని సాకులు చూపుతూ చాలామంది రైతులకు మాఫి చేయ లేదు. తెల్ల రేషన్ కార్డు లేనివారికి అధికారులు కుటుంబ నిర్ధారణ చేశారు.కానీ ఇప్పటికీ రుణమాఫీ డబ్బులు వారి ఖాతాల్లోజమ చేయలేదు. అలాగే కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులకు సైతం మాఫీ చేసిన ప్రభుత్వం మరికొంత మందికి చేయ లేదు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగి తల్లిదండ్రులకు సైతం రుణ మాఫీ కాలే దు. ఇదేంటని అధికారులను ప్రశ్నిస్తే తమకు ఎలాంటి సమాచారం లేదని చెబుతున్నారు. బ్యాంకర్ల నుంచి ప్రభుత్వం నేరుగా డేటా తీసుకుందని అంటున్నారు. అలాగే రైతు భరోసా సైతం ఏ ప్రాతిపదికన ఇస్తారనేది ఇప్పటివరకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం.

నస్తూర్‌పల్లి అఖిల భారత యాదవ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

అఖిల భారత యాదవ మహా సభ కాటారం డివిజన్ అడహక్ కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండలం లోని నస్తురుపల్లి గ్రామ అఖిల భారత యాదవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దేనవేని శ్రీను యాదవ్, అధ్యక్షులుగా లెక్కల రాకేష్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా దేనవేని రాజేంద్ర యాదవ్, ప్రధాన కార్యదర్శిగా లేంకల సంపత్‌యాదవ్, కోశాధికారిగా లెంకల మహేష్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ హడక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య యద, అబ్బినేని ఐలయ్య యాదవ్, గడవేణి దేవేందర్‌యాదవ్, తోట్ల శ్రీశైలం యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందరరేగా మాట్లాడారు సంవత్సర క్రితం యాదవ కమిటీలు జిల్లా, డివిజన్, మండల కమిటీలను రద్దుచేసి హడక్ కమిటీలను ఏర్పాటు చేసుకొని ఇంకా నత్తనడకన నడుస్తున్నాయని, కమిటీలు ఎన్నిక జరుగకుండా త్వరలో పూర్తిస్థాయిలో మొత్తం కమిటీలు వేస్తామని, నూతన అధ్యక్షులు ఉత్తేజంతో కుల బాంధవుల అభివృద్ధి కృషి చేయాలని సంఘం నాయకులు కోరుతున్నారు.

'నన్నూరి నర్సిరెడ్డి'కి సత్కారం

నవతెలంగాణ-మహదేవపూర్



నూతనంగా తిరుమలతిరుపతి దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి గారిని ఆదివారం బోర్ల గూడెం మాజీ ఎంపిటిసి మరియు పెద్ద పెల్లి టిడిపి ఇన్చార్జి అందే భాస్కర్ చారి కుమారుడు అందె అభిలాష్ విశ్వకర్మ కలిసి శాలువాతో సత్కరించటం జరిగింది. తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం యన్టీఆర్ భవన్ హైదరాబాద్ లో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయనతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జరిగిన సభ్యత్వం గురించి వివరించారు.

మల్లారంలో గోపాష్టమి వేడుకలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

కార్తీక మాసంలో వచ్చే గోపాష్టమి సందర్భంగా ఆదవారం మండలంలోని మల్లారం గ్రామంలోని శ్రీ శివ పంచాయతన సహిత భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గోవుకు నవధాన్యాకు కలిపిన బెల్లం, నానబెట్టిన అటుకులు, బెల్లం నైవేద్యంగా తినిపించారు. గోవులను సం రక్షించడం వల్ల పాడి పంటలు సమృద్ధిగా వర్ధిల్లుతాయని, తద్వారా గ్రా మాలు సుభిక్షంగా ఉంటాయని ఆలయ అర్చకులు శ్యాంసుందర్ శర్మ తెలిపారు.

నేడు కాటన్ మిల్లులు బంద్

నవతెలంగాణ-మహాదేవపూర్

నేడు రాష్ట్రవ్యాప్తంగా కాటన్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు పత్తి దిగుమతులు చేయమని జిన్నింగ్ ఇండస్ట్రీస్ యజమానులు తెలిపారు. రైతులు గమనించి పత్తిని మిల్లులకు తీసుకురావొద్దని జిల్లా మార్కెటింగ్ అధికారి కనకశేఖర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.

అదుపుతప్పి లారీ బోల్తా...

తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-మహాదేవపూర్



ప్రమాదవశాత్తు లారీ అదుపు తప్పి బోల్తాపడిన ఘటన ఆదివారం మహాదేవపూర్ మండలంలోని పూసుకుపల్లి మద్దులపల్లి మధ్య ఉన్న శుద్ధ వాగు వద్ద చోటుచేసుకుంది. మహాదేవపూర్ నుండి మద్దులపల్లికి ఇ సుక లారీ వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి బోల్తా పడగా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. లారీ డ్రైవర్ క్షేమంగా ఉండడంతో గ్రామస్తులు ఊపిరీ పీల్చుకున్నారు.

మహా అద్భుత కట్టడం... 'రామప్ప'

● తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్

నవతెలంగాణ - ములుగు(వెంకటాపూర్)



వెంకటాపూర్ మండలం పరిధి పాలంపేట గ్రామంలోని ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయంను ఆదివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా జడ్జి ఎస్వీపి సూర్యచంద్ర కళ, సీనీయర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్, అదనపు సివిల్ జడ్జి జె సౌఖ్య , జిల్లా ఎస్పీ శబరిష్ పూల బొకేలు మొక్కలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు కోమల్లపల్లి హరీష్ శర్మ మోహన మరం ఉమాశంకర్లు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మహా మండపంలో వారిని శాలువాలతో సన్మానించారు. ఆలయ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ రామప్ప దేవాలయం మహా అద్భుత కట్టడమని, 800 సంవత్సరాల క్రితమే అత్యద్భుతమైన టెక్నాలజీ తో నిర్మించారని అన్నారు. జడ్జి దంపతులు ఆలయంలోని ప్రతి శిల్పంను ఫోటోలు వీడియోలు తీసుకున్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సిహెచ్ పంచాక్షరీ, ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్వీపి సూర్య చంద్ర కళ, హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సిహెచ్. రమేష్ బాబు, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బీవీ నిర్మల గీతంబా, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్య లాల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. సౌఖ్య, జిల్లా ఎస్పీ శబ రీష్, ఆర్‌డిఓ వెంకటేష్, డీఎస్పీ రవీందర్, సిఐ శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వినయ్‌కుమార్, జనరల్ సెక్రెటరీ కె. సునిల్‌కుమార్, ఎస్సై సతీష్, తహసీల్దార్ సదానందం, ఆర్ఐ రమేష్, న్యాయవాదులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు, కోర్టు సిబ్బంది, టూరిజం దేవాదాయ పురావస్తుశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నేడు ములుగు జిల్లాకు బండి సంజయ్‌కుమార్ రాక

● జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు



నేడు సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మం దిరంలో కన్నాయిగూడెం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంపై కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి వెంకటాపూర్ మండలంలోని నందిపహాడ్ గ్రామంను సందర్శించి తదనం తరం ములుగు చేరుకొని, భూపాలపల్లి జిల్లాకు బయలుదేరుతారని తెలి పారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించనున్న స మీక్ష సమావేశానికి ఉదయం 10.30గంటలకు కలెక్టరేట్ సమావేశ మం దిరంలో అధికారులందరూ సంబంధిత సమాచారంతో పాటు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.


నేడు కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ప్రజావాణి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం లో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం సమావేశ మందిరం లో కొనసాగుతుందని, నేడు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశ నిర్వహించనున్న నేపథ్యంలో నేడు నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమంను వీడియో సమావేశ మందిరానికి మార్చినట్టు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

సండే లక్నవరం అంతా సందడే

నవతెలంగాణ-గోవిందరావుపేట

సండే రోజున లక్నవరం అంతా పర్యాటకులతో సందడిగా కనిపించింది. ఆదివారం సెలవు దినం కావడంతో ఒక ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాకుండా హైదరాబాద్ పొరుగు రాష్ట్రాల నుండి కూడా లక్నవరం పర్యాటక కేంద్రాన్ని పర్యాటకులు సందర్శించారు. ఎంతో వేగంగా నడిచే స్పీడ్ బోట్ లు నిదానంగా లక్నవరాన్ని చుట్టి వచ్చే బిగ్ బోట్ ఇంకా పిల్లలకు ఆహ్లాదకరాన్ని ఇచ్చే చిన్న చిన్న ఆటలు డ్రైవింగ్ మోటర్లు మొత్తానికి పర్యాటకులకు కనువిందు చేశాయి. ఈసారి పర్యటనలకు మంచి రుచితో కూడిన భోజనాన్ని స్నాక్స్ అందించేందుకు ప్రైవేట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. దీనికి తోడు థర్డ్ ఐ లాండ్ కూడా ప్రారంభం కావడంతో పర్యాటకుల సందడి పెరిగింది. ఈ సం వత్సరం ఫిబ్రవరి వరకు పర్యాటకుల సందడి ఉంటుందని మేనేజర్ తెలిపారు.



చెరువులో 30 అడుగుల పైబడి నీరు ఉండడంతో పర్యాటకులు బోట్ షికారు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.



తుడుందెబ్బ గ్రామాకమిటీల నిర్మాణం

● తుడుందెబ్బ మండల అధ్యక్షులు ముఖాల వెంకటేష్

నవతెలంగాణ -తాడ్వాయి

ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మేడారం, మేడారం కాలనీ, కన్నెపల్లి, ఊరట్టం, ఊరట్టం కాలనీ, కొత్తూరు, భాష గూడెం, గ్రామాలలో తుడుం దెబ్బ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుడుందెబ్బ మేడారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఆలం శంకర్ పటేల్, కన్నెపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా గొంది రాజు, ఊరట్టం గ్రామ కమిటీ అధ్యక్షులుగా నాలి దొర, మేడారం కాలనీ చిడం సాగర్ పటేల్, ఉరటం కాలనీ చర్ప నిఖిల్, మేడారం ఇంగ్లీష్ మీడియం కాలనీ చర్ప శ్రీకాంత్, కొత్తూరు కోరం వెంకటేష్, భాషగూడెం మడప సోమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా తుడుం దెబ్బ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పాయం కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా నాయకులు, ఆదివాసి మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సదర్ ఉత్సవానికి యాదవ సంఘం మహాదేవపూర్ మండల నాయకులు

నవతెలంగాణ-మహాదేవపూర్



పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం అఖిల భారత యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవం జరిగింది. మహాదేవపూర్ మండలం అఖిల భారత యాదవ సంఘం నాయకులు అన్ని గ్రామాల నుండి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పెద్దపెల్లి జిల్లా అఖిలభారత మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవ బహిరంగ సభ ఏర్పాటు చేశారన్నారు. కాగా మహాదేవపూర్ మండలం నుండి అఖిలభారత మహాసభ యదవ సంఘం నాయకులు కాట మేన రాజయ్యయాదవ్, కాట్రేవుల నవీన్‌యాదవ్ ముల కల స్వామియాదవ్, గంగుల యాదవ్, సంఘ రాజయ్యయాదవ్, కాట్రేవుల లక్ష్మీ నారాయణయాదవ్ జాగరి నరేష్ యాదవ్‌తో పాటు పలువురు యాదవ సంఘం నాయకులు తరలివెళ్లారు.

బైక్ అదుపు తప్పి...వ్యక్తి మృతి



మృతుడు గాదం సతీష్ (ఫైల్ ఫొటో)

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

బైక్ అదుపుతప్పి కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మొట్లపల్లి గ్రామ శివారులో శనివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొట్లపల్లి గ్రామానికి చెందిన గాదం సతీష్ (38) కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఎఫ్‌సిఐలో హమాలిగా పనిచేస్తున్నాడు. శనివారం విధులు ముగించుకొని ఇంటికి తిరుగువచ్చే క్రమంలో మార్గమధ్యలో సిరిసేడు గ్రామంలో ఓ శుభకార్యంలో పాల్గొన్నాడు. అనంతరం రాత్రి 11 గంటల సమయంలో తన చిన్నమ్మ కొడుకు అయిన నూకల శ్యామ్‌ను ద్విచక్ర వాహనంపై వెనకాల కూర్చోబెట్టుకొని తన స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో మొట్లపల్లి శివారులోని మూలమలుపు కల్వర్టు వద్ద బైక్ అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొనడంతో సతీష్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. వెనకాల కూర్చున్న శ్యాంకు తీవ్ర గాయాలై కదలలేని పరిస్థితిలో ఉండిపోయాడు. ఉదయం అటుగా వెళ్లిన గ్రామస్తులు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించి శ్యామ్‌ను ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య గాదం రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు. మృతునికి కూతురు, కుమారుడు ఉన్నారు.



'గజ్జల ప్రసాద్'కు పితృవియోగం

● ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఘన నివాళి

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా మహజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్పి), మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ, తండ్రి గజ్జల దుర్గయ్య శనివారం సాయంత్రం మృతిచెందారు. దీంతో గజ్జల ప్రసాద్ మాదిగ ఇంట్లో విషాదం నెలకొంది. దీంతో ఊరట్టం, కొత్తూరు దాని పరిసర ప్రాంతాల గ్రామస్తులంతా శోకసముద్రంలో మునిగిపోయారు. దుర్గయ్య మరణ వార్త తెలుసుకున్న ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంటి వద్దకు చేరుకొని, ఆయన మ తదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన స్వగ్రామంలో ఆదివారం అంత్యక్రియ జరిగాయి. అంత్యక్రియలకు ఎంఎస్పీ జాతీయ నాయకులు ఇరుగు పైడి, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బురి సతీష్, ఎమ్మెస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు, భూపాల్ పల్లి జిల్లా సీనియర్ నాయకులు బుల్లిబాబు, నోముల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పుల్లూరి కరుణాకర్, యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి లో పాల్గొని సంతాపం తెలిపారు. మహజన సోషలిస్టు పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర, జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఆలయంలో ప్రత్యేక దీపోత్సవం


నవతెలంగాణ-మహదేవపూర్



దేవాదాయ ధర్మాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్తీక మాసం ప్రతిరోజు సామూహిక దీపో త్సవ కార్యక్రమం, ఆకాశదీపం వెలిగించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అం7 దులో భాగంగా ఆదివారం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు సామూహిక సహస్ర దీపోత్సవ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా అందజేశారు. మహిళలకు దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు ప్రసాదంగా ఆలయ సూపరిం టెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చక స్వాములు అందజేశారు.

ఒక్కరోజు ఆదాయం రూ.4లక్షల45వేలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాల యంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం సందర్శకుల తాకిడి పెరిగింది. వందలాదిమంది ఆలయంను సందర్శించడంతో ఆలయం కిక్కిరిసింది. లడ్డు, ప్రసాదాల టికెట్లు ఇతర కార్యక్రమాలపై ఆదివారం ఒక్కరోజే రూ.4లక్షల45వేల ఆదాయం వచ్చిందని దేవస్థానం పర్య వేక్షకులు బుర్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

నవతెలంగాణ
4
జనగామ
సోమవారం నవంబర్ 11, 2024 www.navatelangana.com



నేడు జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ

నేడు (సోమవారం) జనగామ పట్టణంలో నిర్వహించే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ కోరారు.ఆదివారం జనగామ సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగిన సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం అధ్యక్షత వహించగా పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్నంలో నెహ్రూ పార్క్ దగ్గర సాయంత్రం 5 గంటలకు సీపీఐ(ఎం) బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ. అబ్బాస్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి, జిల్లా నాయకత్వం హాజరవుతున్నారని తెలిపారు. కావున జనగామ పట్టణ ప్రజలు, మేధావులు, ప్రజలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పట్టణ నాయకులు బండ సౌందర్య, కొమ్ము గళ్ళమణి, ఎర్ర రజిత, పాల్వాయి పద్మ, అంజమ్మ, రజియా, ఏనుగుల కమల తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ సభ్యులు నర్సిరెడ్డికి సత్కారం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత నన్నూరి నర్సిరెడ్డిని ఆదివారం వరంగల్ పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పుట్ట రజనీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట నాయకులు ముంజ వెంకటరాజ్యం గౌడ్, కొట్టే దామోదర్, కలకోట రమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి



కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు సర్వే అధికారులు చొరవ చూపా లని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సూచించారు. కులగణన సర్వేలో భాగంగా ఆదివారం మండలంలోని తొర్రూరు (జె) గ్రామంలో నిర్వహిస్తున్న కుల గణన ఇంటింటి సర్వేను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పింకేష్ కుమార్ మాట్లాడుతూ సర్వేపత్రంలో ఉన్న కాలాలను పూర్తి చేయలని, కోడ్ లను నమోదు చేయాలని సూచించారు. సర్వే పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సర్వే సందర్భంగా ఎలాంటి అనుమానాలు వచ్చిన సూచనలు, సలహాలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిని సర్వే చేయాలని, సర్వేలో ఉమ్మడి కుటుంబాలను గుర్తించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఎ.రాములు, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, మాస్టర్ ట్రైనర్ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా డివిజన్ కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వే కొనసాగుతుందని ఈఓ చుక్క లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం సమగ్ర సర్వే విస్తృతంగా కొనసాగిందన్నారు. ఈసర్వేను మండల సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు తనిఖీలు చేశారని, సాయంత్రం వరకు జరిగిన ఈ సర్వేలో మండల కేంద్రపరిధిలో కుటుంబాలను గుర్తించి, వివరాలు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఈకుటుంబాల గుర్తింపు ఆధారంగా మండలానికి సర్వేఫాంలు అందించారని తెలిపారు. మండలకేంద్రంలో ఏఒక్క కుటుంబాన్ని వదలకుండా అన్ని కుటుంబాలను సర్వే నిర్వహిస్తామన్నారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అపోహలకు పోవద్దని సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

నూతన వధూవరును ఆశీర్వదించిన కొమ్మూరి



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వివాహ, రిసెప్షన్ వేడుకలలో జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట జంగిటి విద్యానాథ్, నిడిగొండ శ్రీనివాస్, జిల్లెల సిద్ధారెడ్డి, బాలకిషన్ గౌడ్, ఆముదాల మల్లా రెడ్డి, ఎండీ.మసూద్, జ్యోతి భాస్కర్, అల్వాల ఎల్లయ్య, జంగిటి నరేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, వెంకట్ గౌడ్, ఎద్దు హరీష్, రాజేష్, దిడిగ రమేష్, గుర్రపు బాలరాజు, వేముల బాలరాజు, నీల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవన విధానంతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు

డాక్టర్ శివశంకర్‌రావు

నవతెలంగాణ-జనగామ

మన రోజు వారి జీవన విధానం తో మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని లయన్స్ క్లబ్ జనగామ బి.బాయ్స్ అధ్యక్షుడు ఫిజియోథెరపీ వైద్యుడు డాక్టర్ డి.శివశంకర్ రావు అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ బి బాయ్స్ ఆధ్వర్యంలో జనగామ దుర్గానగర్‌లోని బతుకమ్మకుంట ప్రాంతంలో నిర్వహించిన ఉచిత మధుమేహ (షుగర్) నిర్ధారణ పరీక్ష శిబిరం లో పాల్గొని సేవలందించారు.ఈసందర్భంగా డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడి, నియమం లేని ఆహారపు అలవాట్లు, మరెన్నో ఇతర కారణాల వల్ల మధుమేహం వ్యాధి వచ్చినా భయపడవలసిన పనిలేదన్నారు. అయితే ఆహారం విషయంలో క్రమశిక్షణ, నడక, వ్యాయామం తదితర విషయాలలో క్రమంగా పాటించడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం సులభమేనని అందరూ పాటించాలని సూచించారు. ఈ శిబిరంలో 120 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, సలహాలు ఇచ్చినట్లు క్లబ్ కార్యదర్శి ఎం.బాలకృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కె.అనిల్, రీజియన్ కార్యదర్శి కన్నా శ్రీనివాస్, క్లబ్ సభ్యులు లగ్గిశెట్టి కిషోర్, వై.రాము, నాగరాజు, ఎం.వెంకటేశ్వర్లు, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ కవితను కలిసిన జీడికల్ ఆలయ పాలకమండలి

అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని జీడికల్ శ్రీవీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 14 వ తేది నుండి జరగబోయే బ్రహ్మోత్సవాల సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయవలసిందిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యను ఆదివారం జీడికల్ ఆలయ పాలకమండలి మర్యాద పూర్వకంగా కలిసి కోరారు. ఈసందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) , దేవస్థానం చైర్మన్ మూర్తి, పాలక మండలి సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు మోహన్, రాజు, ఆంజనేయులు, సంపత్, శ్రీధర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు, డైరెక్టర్లు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపదను ఆదాని అంబానిలకు దోచిపెడుతున్న నరేంద్ర మోడీ





ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం.. రానున్న రోజులలో ఎర్ర జెండాదే రాజ్యం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జఫర్ గడ్

పెట్టుబడుదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా అమలుచేసి, దేశ సంపదను ఆదానిఅంబానిలకు దోచిపెడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు 8వ మండల మహాసభ కాట సుధాకర్, గుండబోయిన రాజు అధ్యక్షతన మహాసభ జరిగింది. గాంధీ సెంటర్ నుండి మహాసభ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎర్రజెండాను జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ, దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులదేనన్నారు. పెట్టుబడిదారుల విధానం పతనం ఖాయమన్నారు. మోడీ నిరుద్యోగులకు ఇస్తామన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ, పేద ప్రజలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. దేశంలో మతోన్మాద, శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండడం వలన మైనార్టీ మతాలపై రోజుకు రోజు దాడులు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏఒక్క హామీ కూడా అమలు చేయడంలో ఆలసత్యం ప్రదర్శిస్తుందన్నారు. నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా హామీలు సక్రమంగా చేయలేదన్నారు. రైతులందరికీ రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందన్నారు. దేశంలో మోడీ నల్లధనాన్ని వెలికితీస్తానని, ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ఖాతాలో వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక నల్లధనం వెలికితీయపోగా దేశ సంపదలను దోచుకున్న బడ పెట్టుబడుదారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేసి, ఏ ఒక్కటి అమలు చేయక ప్రజాక్షేత్రంలో విఫలమైందన్నారు. బిజెపి ప్రభుత్వం కులం, మతం పేర్లతో ప్రజల ఐక్యతను భంగం కలిగిస్తుందదన్నారు. బిజెపి ప్రభుత్వం దేశ సంపదలు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో వెల్లదీస్తుందన్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందని చెప్తున్న సీఎం రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చినప్పుడు ఆవిషయం తెలియదా అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు చందునాయక్, అహల్య, షబానా, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, నల్లతీగల శ్రీనివాస్, యాతం సమ్మయ్య, ఎస్‌కే. ఇక్బాల్, వడ్లకొండ సుధాకర్, రాజు, నక్క యాకయ్య, నర్సింగ్ రాజు, రాపర్తి రజిత, సీనియర్ నాయకులు ఉప్పునూతల మల్లయ్య, సీపీఐ(ఎం) పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి





ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రవాణా చేపట్టాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ

తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి అదే రోజు రవాణాకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషాషేక్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ రఘునా ధపల్లి మండలం కోమల్ల గ్రామంలో పర్యటించి ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గ్రామంలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. రైతులు సమర్పి ంచిన పత్రాలను పరిశీలిస్తూ కేంద్రానికి ధాన్యం తీసుకు వచ్చిన ప్రతి రైతు వద్ద ముందుగానే కావాల్సిన పత్రాలు తీసుకోవాలన్నారు. రైతుల నుండి ఆధార్, బ్యాంకు ఖాతా నెంబర్, టోకెన్ నెంబర్‌లను సెంటర్ నిర్వాహకులు తీసుకోవాలన్నారు. తేమ శాతం వచ్చే వరకు రైతు ధాన్యం పరిశీలిస్తూ రైతు ఎదురుగానే తేమ శాతం నమోదు చేయాలన్నారు. ఏరోజు వచ్చిన ధాన్యాన్ని అదే రోజు కొనుగోళ్ళు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం రైతులకు ఏర్పాటు చేస్తున్న తాగునీరు, టెంట్ తదితర సౌకర్యాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం అదే గ్రామంలోని జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. ఫారం పూర్తి చేయడంపై సూపర్‌వైజర్‌లు పూర్తి అవగాహన కల్పించినట్లు ఎన్యుమరేటర్స్ తెలిపారు. కలెక్టర్ వెంట స్పెషల్ ఆఫీసర్ వెంకట రమణ, తహసీల్దార్ మోసిన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వెంకట రమణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కల్లుగీతా కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో టీసీఎస్ కమిటీ సమావేశ ప్రాంగణంలో మండల అధ్యక్షులు మాచర్ల రఘురాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రమణ హాజరై మాట్లాడుతూ కల్లు గీతా కార్మికులకు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. తాటిచెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది కాళ్ళు, చేతులు విరగడం, నడుము పడిపోవడం, చనిపోవడం ప్రమాదవశాత్తు జరిగినా ప్రభుత్వం నామమాత్రంగా ఆదుకుంటుందన్నారు. ఏడాదికి సుమారు 550 మంది చెట్టుపై నుంచి జారి పడుతున్నారని, 180 మంది చనిపోతున్నారని, దాదాపుగా రోజుకు ఇద్దరు చొప్పున నష్టం వాటిల్లుతుందని వాపోయారు. ఇంతటి ప్రమాదం ఏవృత్తిలో లేదన్నారు. అయినప్పటికీ బతుకుదెరువు కోసం గీతా కార్మిక వృత్తి ప్రమాదమైనప్పటికి తప్పడం లేదన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరిట భూములకు విపరీతంగా ధరలు పెరగడంతో, తాటి, ఈత చెట్లను నరికి వేస్తున్నారని ఆరోపించారు. లిక్కర్, బెల్టు దుకాణాల నిర్వహణతో ప్రజల ఆరోగ్యానికి హాని కరమైనప్పటికీ ప్రభుత్వాలు ఏమాత్రం నియంత్రించక పోవడం దారుణమన్నారు. జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో



గాయత్రి ఫంక్షన్ హాల్ లో నవంబర్ 30న జరిగే జిల్లా సదస్సుకు గీత కార్మికులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, టీసీఎస్ అధ్యక్షులు గట్టు ఉప్పలయ్య, గట్టు రమేష్, పులి శ్రీను, ఇల్లందుల శ్రీనివాస్, మాచర్ల భిక్షపతి, పొన్నం శ్రీనివాస్, రంగు ప్రభాకర్, బుర్ర వెంకటేశ్వర్లు, బంగ్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జీడికల్ వీరాచల దేవస్థాన బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు..





ఈనెల 14 నుండి జాతర బ్రహోత్సవాలు ప్రారంభం

భక్తులకు ఇబ్బందులకు లేకుండా సౌకర్యాలు

ఏర్పాట్లను పరిశీలించిన మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్‌లు

నవతెలంగాణ-లింగాలఘనపురం

జీడికల్ దేవస్థానంలో కార్తీక మాసం బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టాలని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివకుమార్‌లు అన్నారు. ఆదివారం మండలం జీడికల్ గ్రామంలో కొలువైన శ్రీవీరాచల జిడికంటి శ్రీరామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుండి జరుగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మెన్ కొల్లూరి శివకుమార్‌లు ఆలయ ఆవరణలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల14 నుండి జరిగే రాముల వారి బ్రహోత్సవాల ఏర్పాట్లలో భాగంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరువతో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ మధ్యే కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి స్పెషల్ ఫండ్స్ ద్వారా జాతరకి తగిన ఏర్పాట్లకు మంజూరి చేయిస్తానన్నారు. వారం రోజులుగా గుడి ముందు ఉన్న భాగాన దాదాపు 1.3 కిలో మీటర్‌రోడ్డుకి గాను సుమారు రూ.20 లక్షల రూపాయలతో డస్ట్ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంప్‌లు, జిల్లా కేంద్రం నుండి ఆర్టీసీ బస్సులు అందుబాటులోఉంటాయన్నారు. జాతర పెద్ద ఎత్తున జరుగుతున్నందున పోలీస్ పహారా ఉంటుందన్నారు. జీడికల్ గ్రామ చిరాకాల వాంచ అయిన జనగామ నుండి జీడికల్ డబుల్ రోడ్డుకి రూ.18 కోట్లు ఎమ్మెల్యే ప్రతిపదనలు పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీడికల్ దేవస్థాన చైర్మన్ ఏలే మూర్తి, ఆలయ ధర్మకర్తలు, మార్కెట్ డైరెక్టర్‌లు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అనుబంధం సంఘాల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు అధికారులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్

అదనపు కలెక్టర్ బి.రోహిత్ సింగ్

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-పాలకుర్తి:



ప్రభుత్వం ఏర్పాటు చసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లిస్తుందని, రైతుల్లో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని జిల్లా అదనపు కలెక్టర్ బి.రోహిత్ సింగ్ అన్నారు. పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని విస్నూరు, దర్దేపల్లి, మల్లంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రోహిత్ సింగ్ సందర్శించి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రోహిత్ సింగ్ మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి బోనస్ రాదేమోనని కొందరు రైతుల్లో అనుమానం ఉందని, అలాంటి అనుమానాలను తొలగించుకోవాలని సూచించారు. సన్న రకం ధాన్యానికి క్వింటాకు రూ.2320 తో పాటు ప్రభుత్వం క్వింటాకు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తుందని, బోనస్‌తో కలిపి క్వింటాకు రూ.2820 రైతుల ఖాతాలో జమవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి తేమశాతం తక్కువగా ఉందని, ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ గుగులోతు దేవానాయక్, ఆయా గ్రామాల ఎఈవోలు ముత్తినేని వెంకటేష్, సంకటబోయిన మహేష్, ధర్మవరపు లక్ష్మీ ప్రవళిక లతోపాటు రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-జనగాంకలెక్టరేట్/జనగాం



జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. ఆదివారం జనగాం పట్టణంలోని పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు లేదా ఇప్పటికే 18 సంవత్సరాలు నిండిన వారు, ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులుగా పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ 2025 కార్యక్రమాన్ని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ హై స్కూల్ వద్ద ఉన్న పోలింగ్ స్టేషన్లు 245, 246, 247, 256, 257ను పరిశీలించి, బూత్ స్థాయి అధికారులకు మార్గదర్శకాలు అందించారు. ప్రజలు తమ పేరును ఓటరు జాబితాలో చేర్చుకోవడానికి ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరుగా నమోదు voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా, ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ ఓటు హక్కును పొందడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా..!

ప్రమాదకరంగా గణేష్ టౌన్ షిప్ కూడలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రోగం వచ్చిన తర్వాత చేసే చికిత్స కంటే జబ్బు రాకుండా ముందు జాగ్రత్తగా ఉండడమే ఆరోగ్యానికి మేలు అనేది నానుడి. అలాగే ప్రమాదం జరిగిన తర్వాత తీసుకునే చర్యల కంటే వరుస ప్రమాదాలు జరుగుతున్న చోట ముందు జాగ్రత్త చర్యలు చేపడితే మేలని ప్రజలు కోరుతున్నారు. జనగామ సూర్యాపేట జాతీయ రహదారి మీద కలెక్టరేట్ కు కూతవేటు దూరంలో ఉన్న ఫ్లై ఓవర్ దిగగానే ఉన్న గణేష్ టౌన్‌షిప్ కూడలి అత్యంత ప్రమాదకరంగా మారింది. ఇప్పటికే గణేష్ టౌన్‌షిప్ కూడలి వద్ద రోడ్డు దాటుతుండగా జరిగిన ప్రమాదాల్లో పలువురు మరణించారు. చాలామంది తీవ్ర గాయాలతో బయటపడ్డారు. ఇంత జరుగుతున్నా అటు రవాణా శాఖ అధికారులు కాని ఇటు పోలీసు అధికారులు కాని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టడం లేదు. కనీసం భారీ కేడ్లను ఏర్పాటు చేసినా వాహనాల వేగాన్ని ఎంతో కొంత నియంత్రించే అవకాశం ఉంది. జనగామ నుండి వచ్చేటప్పుడు ఫ్లై ఓవర్ దిగగానే గణేష్ టౌన్‌షిప్‌కు వెళ్లాలంటే కుడి వైపుకు మరలాల్సి ఉంటుంది. అదే సమయంలో సూర్యాపేట నుండి జనగామ వైపు వచ్చే వాహనాలతో పాటు హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలు ఫ్లైఓవర్ పక్కన ఉన్న సర్వీసు రోడ్డు మీదుగా హైదరాబాద్ భూపాలపట్నం జాతీయ హైవే పైకి చేరుకుంటాయి. దీంతో ఇక్కడ వేగం నియంత్రణ చర్యలు లేకపోవడంతో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రవాణా శాఖ అధికారులు పోలీస్, ట్రాఫిక్, అధికారులు ఇప్పటికైనా స్పందించి గణేష్ టౌన్ షిప్ కూడలి వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణుల ఘనస్వాగతం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రాష్ట్రంలో ప్రధాన నగరమైన వరంగల్ పట్టణానికి పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు పార్టీ శ్రేణులు నియోజక వర్గ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో దారిపొడవునా ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి స్వాగతం పలికారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆకుల కుమార్, మారపాక రవి, రఘునాథపల్లి మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, సురేష్‌కుమార్, బంగ్లా శ్రీను, మునిగెల రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, చల్లా చందర్‌రెడ్డి, ఎడ్ల బాలరాజు, ఆకారపు అశోక్, గుండె మల్లేష్, గాదె రాజు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జనగామలో కేటీఆర్‌కు ఘన స్వాగతం..

నవతెలంగాణ-జనగామ

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హన్మకొండకు వెళుతున్న సందర్భంగా పెంబర్తి కమాన్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పెంబర్తి నుండి బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని ఆర్టీసీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా తరలివచ్చారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జనగామ బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

చుక్క సత్తయ్యకు నివాళులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని మాణిక్యపురం గ్రామానికి చెందిన ఒగ్గుకళా సామ్రాట్, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ చుక్క సత్తయ్య విగ్రహానికి ఆదివారం ప్రజా యుద్ధనౌక గద్దర్ కుటుంబ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరిలు నివాళులర్పించారు. వీరితోపాటు జగన్‌రెడి, చుక్క సత్తయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
సోమవారం నవంబర్ 11, 2024 www.navatelangana.com

టీజీపీఏ నర్సింహులపేట నూతన కమిటీ ఎన్నిక

చైర్మన్‌గా ఎడెల్లి వెంకటేష్



నవతెలంగాణ- మరిపెడ

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల నర్సింహులపేట,మరిపెడ పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ 2024-25 ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆపాఠశాల ప్రిన్సిపాల్ ఆమెడ అరుణశ్రీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్‌గా మరిపెడ కు చెందిన ఎడెల్లి వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వైస్‌చైర్మన్‌గా భాషిపంగు సైదులు, కార్యదర్శిగా భాషిపంగు రమాదేవి, కోశాధికారిగా భాషిపంగు మైబుబాబా, సహాకార్యదర్శిగా జిన్నా లావణ్య, గౌరవ సలహాదారులుగా ఇల్లబెల్లి ఆనంద్, ఎలకపెల్లి రాంబాబు, భాషిపంగు అంజమ్మ, బోల్ల రమేష్, మహేష్, భాషిపంగు శ్రీరాములను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీ సభ్యులందరూ కలసి పాఠశాల అభివృద్ధి కోసం, పిల్లల యొక్క మౌళిక సదుపాయాల కోసం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి పనిచేస్తామని, పాఠశాలకు ఎటువంటి సమస్య వచ్చినా ముందుండి అందరితో కలిసి పని చేస్తామన్నారు.. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయునిఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామ్మూర్తినాయక్ నియామకం



నవతెలంగాణ -మరిపెడ

లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామానికి చెందిన భూక్య రామ్మూర్తినాయక్ నియామకమయ్యారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని (ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్ చేతులమీదుగా నియమక పత్రాన్ని అందుకున్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ పట్టణ అధ్యక్షుడిగా రవినాయక్ నియామకం



నవతెలంగాణ-మహబూబాబాద్

లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడిగా మూడు రవి నాయక్ నియామకమయ్యారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని (ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా కార్యాలయంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు అంగోత్ చందూలాల్ చేతులమీదుగా నియమక పత్రాన్ని అందుకున్నారు. మూడ్ రవి నాయక్ గత కొన్ని సంవత్సరాలుగా ఎల్ హెచ్ పి ఎస్ సంఘంలో క్రియాశీలకంగా పని చేస్తూ, లంబాడి జాతి అస్తిత్వం కోసం, జాతి హక్కుల కోసం, జాతి అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న మూడ్ రవినాయక్‌ను గుర్తించి మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడిగా నియమించారు.

అగ్రి యూనియన్ ఎంప్లాయిస్ అధ్యక్షుడిగా రామ్‌రెడ్డి ఎన్నిక



నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

తొర్రూర్ అగ్రి యూనియన్ ఎంప్లాయిస్ అధ్యక్షుడిగా హనుమండ్ల రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పెరుమాండ్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా పాలగిన్నెల రవి, కోశాధికారిగా ఉంగరాల మధు సూదన్, సహాయకార్యదర్శి తంగళ్ళపల్లి హరీష్ కొలిపాక రవితేజ, గౌరవ అధ్యక్షులుగా పున్నమి యాదగిరి, బాల్య శ్రీనివాస్ గౌడ్, తొర్రూరు అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంప్లాయిస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



నవతెలంగాణ-గూడూరు

2000-2001 జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 23 సంవత్సరాల తర్వాత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థినివిద్యార్థులు వివిధ ప్రాంతాలలో ఉన్నప్పటికీ అందరూ అపురూపంగా చదువుకున్న పాఠశాలలో ఆత్మీయంగా కలుసుకున్నారు. పూర్వ పాఠశాలలో పరిస్థితులను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. అలనాడు విద్యాబోధనలు నేర్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వీర బ్రహ్మచారి, త్రిశూలం రాజేందర్‌రెడ్డి, బానోత్ వెంకన్న. పాపాని శ్రీనివాస్, బీరెల్లి మహేష్, మెరుపు మధు, మండల మల్లేష్, గుండెబోయిన మల్లేష్, బట్టు సురేందర్, సునావత్ కృష్ణ, తిరుపతి రెడ్డి, చాంద్ పాషా, నరేష్, సుధాకర్ శివ, హేమలత, . రజిత, సావిత్రి, అరుణ, స్వప్న, రామ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

జీపీ సిబ్బందికి తగిన పారితోషకం ఇవ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమంలో పాల్గొంటున్న సుమారు 60 వేల మంది గ్రామపం చాయతీ కార్మికులకు తగిన పారి తోషకం ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్(టీయూసీఐ-హెచ్106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కుల గణనలో పాల్గొంటున్న వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక రెమ్యూనరేషన్ సుమారు రూ.పదివేల వరకు అందిస్తున్నారన్నారు. గ్రామంలో కులగణన ప్రారంభం నుండి ప్రతి పనిలో ముందు ఉంటూ బుక్స్ తదితర సామాన్లు మోస్తూ అధికారులకు అందుబాటులో ఉంటున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రత్యేక రెమ్యూనరేషన్ ఎందుకు లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంతో ప్రారంభించిన ఈపథకం గ్రామపంచాయతీ కార్మికుల పాలిట శాపంగా మారకూడదని ఆయన హితవు పలికారు. ఈ డిమాండ్‌పై ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలకు సిద్ధం కావాలని ఆయన గ్రామపంచాయతీ కార్మికులకు పిలుపునిచ్చారు.

మృతుల కుటుంబాలకు నాయకుల పరామర్శ

ఆర్థికసాయంగా ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-గూడూరు

గూడూరు టౌన్‌లో ఎస్సీ కాలనీకి చెందిన నాగుల మహేందర్ ఇటీవలే హైదరాబాదులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు ఆధ్వర్యంలో ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. మనోధైర్యాన్ని నింపి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. 50 కేజీల బియ్యం ఆర్థికసాయంగా అందజేశారు అలాగే చంద్రుగూడెం ఎస్సీ కాలనీకి చెందిన గుండమల్ల వెంకన్న మృతిచెందగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి రసూల్, సీనియర్ నాయకులు రాసమల్ల రాములు, నాగేల్లి వెంకన్న, పసునూరి కట్టయ్య, గోపగాని శ్రీను, మండల రామచంద్రు, అమరాజు సాంబయ్య, కరీం పాషాహుస్సేన్, యూత్ నాయకులు పాల్గొన్నారు

అమరవీరుల స్ఫూర్తితో సమసమాజానికై పోరాడుదాం..

నవతెలంగాణ-గూడూరు

అనేక హామీలు ఇచ్చి ప్రజల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు హామీల నిలబెట్టుకోవడంలో విఫలమైనందున అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో సమసమాజ స్థాపనకై పోరాటం తీవ్రతరం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా గూడూరు మండలం బాధ్యులు ఈరల్లి మల్లేశం అన్నారు. ఆదివారం మండలంలోని సీతానగరం పార్టీ గ్రామ సీనియర్ నాయకులు బాలాగని వీరమళ్ళు జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మల్లేశం మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి 10 వరకు అమరవీరుల సంస్థల వారోత్సవాల్లో భాగంగా ఈ జండా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు కావడం లేదన్నారు. దానిపై ప్రజలను కూడగట్టి ఉద్యమాలను తీవ్రతరం చేయనున్నామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోకార్మిక సంఘం మండల అధ్యక్షుడు వీరెల్లి కొమురయ్య, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ముయ్యబోయిన భద్రక్క, తాటి పాపయ్య, పొడుగు వీరయ్య, గండపు విజందర్‌రెడ్డి, తాటి బాలయ్య ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు: కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో నేడు(సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ని రద్దు చేయడం జరిగిందన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ప్రజలు సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని తెలిపారు.

సమాజాన్ని చైతన్యపరిచే విధంగా శ్రీనివాసరెడ్డి కవిత్వం..

ఎమ్మెల్యే మురళీనాయక్ శంఖారావం పుస్తకం ఆవిష్కరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, రాజకీయ, సాహిత్య, సామాజిక విశ్లేషకులు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి రచించిన శంఖారావం కవిత సంపుటిని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ ఆవిష్కరించారు. ఆదివారం మహబూబాబాద్‌లోని ఎస్ఎస్ వీఎల్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. శ్రీని వాసరెడ్డి కవిత్వం సమాజాన్ని చైతన్య పరచే విధంగా, సమాజంలోని సమాకాలిన సామాజిక పరిస్థితు లను తులనాత్మకంగా విశ్లేషణతో కూడుకొని ఉందని తెలిపారు. ప్రముఖ కవి కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ మాట్లాడుతూ శ్రీనివాస రెడ్డి మంచి అర్హత, సృజనాత్మకత భావా వేశం, రమణీయ మైన సాహితీ భావన లు ఉన్నా యని తెలిపారు. ఆంధ్రప్రభ ఎడిటర్ వైఎస్ ఆర్ శర్మ ప్రసంగిస్తూ శ్రీనివాస్‌రెడ్డి రాసిన శంఖారావం చెడు పై మంచి చే సే పోరాటానికి దిక్సూచి అని కొనియాడారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి విప్లవ భావాలు, కలిగి సమాజ వికాసానికి కృషి చేస్తు శంఖారావం పూరించన వ్యక్తి అని అన్నారు. రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవతారాయి మాట్లాడుతూ శ్రీనివాస రెడ్డి నిరుద్యోగుల కష్టాలను కళ్ళకు కట్టినట్లు వివరించారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్, గుర్రపు సత్యనా రాయణ, డి.వెంకటరెడ్డిలే ప్రసంగిచారు. పెట్లోజు సోమేశ్వరచారి పుస్తక సమీక్ష చేశారు. సంకెపల్లి కీర్తన రెడ్డి సమన్వయ కర్తగా వ్యవహరించారు.

పెండింగ్ డీఏలు బకాయిలు పీఆర్‌సీ చెల్లింపుకు చర్యలు తీసుకోవాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం తగదని, పెండింగ్లో ఉన్న డీఏలు బకాయి బిల్లులు, పీఆర్‌సీలను సత్వరం ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక గర్ల్స్ హైస్కూల్‌లో జి.సంజీవ అధ్యక్షతన జరిగిన మహబూబాబాద్ మండల మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే రెండు డీఏలను ప్రకటిస్తామని, ఆరు నెలల్లో మెరుగైన పీఆర్‌సీని ప్రకటిస్తామని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తామని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నప్పటికీ నెల మొదటి తేదీకి జీతాలు చెల్లించడం మినహా డీఏలు, బకాయిల చెల్లింపు, పీఆర్‌సీ విషయంలో పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఫలితంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి పెరుగుతుందని, ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు, సిబ్బంది మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని వారి సమస్యలు పరిష్కరించాలఅన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన ప్రయోజనాలను పెండింగ్‌లో ఉంచడం సరికాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా సవరణలు చేసి వాటి బలోపేతానికి కృషి చేయాలన్నారు.



ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్, మండల ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.హరినాయక్, ఉపాధ్యాయులు ఎం.కుమార్, కె.రాజశేఖర్, ఎస్‌కే.ఇమామ్, ఎ.సోమేశ్వర్, ఎండీ.షబ్బీర్, జి.రాంజీ, ఎస్.రాణి, పి.మైసయ్య, నవీన, సాయికుమార్, తారకేశ్వర్, పెరుమయ్య, రవీందర్, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేలో జాగ్రత్తలు పాటించాలి



టీం లీడర్లతో జెడ్పీ సీఈవో సమీక్ష సమావేశం

నవతెలంగాణ- మరిపెడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు పాటించాలని నిర్లక్ష్యం చేయవద్దని జెడ్పి సీఈవో పురుషోత్తం అన్నారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో టీం సభ్యులతో ఆయన సమీక్షించారు. మరిపెడ మండలంలో 48 గ్రామాలలో మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కులగణను ఇంటింటి సర్వేను నిర్వహిస్తున్న విషయం తెలిసిందేనన్నారు. అయితే ఈ సర్వేలో 178 బ్లాక్ లో రూరల్ మండలంలో 140 మంది, మున్సిపాలిటీలో 40 (ఈబీ) సభ్యులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈసందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని రామ విలాస్ సందులో సర్వే జరుగుతుండగా ఆసర్వేను తహసిల్దార్ డి.సైదులుతో కలిసి పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించి సకాలంలో ప్రభుత్వానికి అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో పి.విజయ, ఆర్ఐ శరత్ చంద్ర, ఎపీవో మంగమ్మ, ఏబీఎన్ రాములు నాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉషారాణి, రాజ్యలక్ష్మి, పద్మ, రాణి, తదితరులు ఉన్నారు.



సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి..

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, మరిపెడ మండలం అధ్యక్షులు రఘువీరా రెడ్డి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు జరుపుల విజయ్ నాయక్ బాల్యతండా గ్రామపంచాయతీ నందు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు జరుపుల విజయ్‌నాయక్ ఇంటింటికి అధికారులతో తిరిగి బాల్య తండా గ్రామ పంచాయతీ నందు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఆదివారం సర్వేకొచ్చిన అధికారులతో కలిసి పాల్గొన్నారు. అదేవిధంగా అన్ని వర్గాల కుటుంబసభ్యులు సహకరించాలన్నారు. .సమగ్ర కుటుంబ సర్వేతో సకల జనులకు మేలు జరుగుతుందని, పేద, బడుగు, బలహీనవర్గాలకు తోడ్పాటునందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బాల్య తండా గ్రామపంచాయతీలో వచ్చిన ఎన్యుమారేటర్లు సహకరించారు. ముఖ్యంగా అన్ని గ్రామాల్లో ప్రజలతో పాటు పట్టణాల్లో ఉన్న కుటుంబ సర్వే వివరాలు కూడా ఎన్యుమారేటర్లు అందించే విధంగా కృషి చేయాలన్నారు. ఈసర్వే వివరాలకు రాష్ట్రవ్యాప్తంగా నిజమైన అర్హులకు లబ్ది చేకూరుతుందని, నియోజకవర్గంలో పేదలకు చేయూతనిచ్చేందుకు ప్రజా నేత ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆహార్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు మరిపెడ మండల ఆర్ఐ శరత్ చంద్ర, గుగులోతు పాపాలాల్, వీఆర్ఏ వినయ్‌కుమార్, వారితో పాటు బాల్యతండా గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులకు అండగా కాంగ్రెస్

కొలిపాక సతీష్‌కు మంత్రి పొన్నం పరామర్శ..



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొలిపాక సతీష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా మంత్రి సతీష్ ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, నాయకులు అశోక్‌రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్ పర్సన్ కోటి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

బాధితుని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ గుడి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం సిరిపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు మీసాల కృష్ణ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం వారిని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.వారితో పాటుగా మార్కెట్ వైస్‌చైర్మన్, మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్,మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ మూర్తి, యూత్ అధ్యక్షుడు సంపత్,అనిల్, నాయకులు గణపతి, రాజు, నాగేందర్, ఆంజనేయులు, కృష్ణా రెడ్డి, రాములు, అశోక్ , రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు, మండలానికి సంబంధించిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం..

నవతెలంగాణ-నర్మెట్ట

క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం నర్మెట్ట మండల కేంద్రంలో నర్మెట్ట మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ప్రజ్ఞపురం శ్రీధర్ ఆధ్వర్యంలో క్రీడ దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలలో రాణించి తల్లిదండ్రులకు, గురువులకు, మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. ఈనెల 7,8,9 తేదీలలో మాదాపూర్, తుర్కపల్లి మండలాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొన్న హన్మంతపూర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ క్రీడాకారుడు మాలోత్ అరుణ్‌ని అభినందించి సన్మానించారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ తేజవత్ మోహన్ నాయక్, పీఏసీఎస్‌డైరెక్టర్ కుకట్ల చంద్రమౌళి, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు నేనావత్ సురేందర్, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్, పీఈటీ సురేష్, రమేష్ సుమన్, రాజుకుమార్, శోభన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలి



నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రజలంతా అధికారులకు సహకరించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు అందించి, వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎన్యుమరేటర్ శ్రీదేవి, మహంకాళి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకిషన్ గౌడ్, చంద్రమౌళి, కంటెం అంజమ్మ ,నారాయణ, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని పాకాల గ్రామంలో ఆదివారం అలైబలై బృందం ఆధ్వర్యంలో గ్రామస్తులకు 200 మందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బృందం కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ పాకాల గ్రామంలో ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సుమంత్‌రెడ్డి డాక్టర్ శివాని, డాక్టర్ తారాబాయి, శాంత, ల్యాబ్ టెక్నీషియన్, బృందం సభ్యులు సోమయ్య, సుధాకర్, ప్రకాష్, శ్రీను, స్వామి, దాస్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు రూ.43 వేల ఆర్థికసాయం



నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో తల్లిదండ్రులు కోల్పోయిన ఇద్దరు అనాథ పిల్లలకు వారి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా కొడకండ్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు రూ.43 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో కొడకండ్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దామెర రవీందర్, కార్యదర్శి గాజుల రాములు, కోశాధికారి నేతి కొండయ్యతో లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మోసగించిన భర్తపై చర్యలు తీసుకోవాలి

పోలీసులకు ఫిర్యాదు..



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రెండో వివాహం చేసుకొని తనను మోసగించిన భర్తపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తనకు జరిగిన మోసంపై ఆదివారం డివిజన్ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన తండ యాకయ్య 26 సంవత్సరాల క్రితం తొర్రూర్ పట్టణానికి చెందిన నాగమణిని వివాహమాడాడు. కొన్నాళ్లు అన్యోన్యంగా జీవనం సాగించారు. వారి అన్యోన్య దాంపత్యానికి గుర్తుగా మానస అనే కుమార్తె జన్మించింది. కుమార్తె జన్మించిన అనంతరం ఖమ్మంకు చెందిన ఓమహిళతో యాకయ్య అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. మొదటి భార్య ఉండగానే ఆమెతో రెండో వివాహం చేసుకున్నాడు. అప్పటినుండి భార్య కుమార్తెను పూర్తిగా పట్టించుకోవడం మానేశాడు. వారి యోగక్షేమాలు గాలికి వదిలేశాడు. రెండో వివాహం చేసుకున్న మహిళతో మరో ఇద్దరు కుమార్తెలను కన్నాడు. మొదటి భార్య కుమార్తె యోగక్షేమాలు వదిలేయడంతో వారు తొర్రూర్‌లోని తల్లిగారింటి వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నారు. తనకు న్యాయం చేయాలని గ్రామంలోని పెద్దమనుషులను వేడుకొంది. పలుమార్లు గ్రామంలో పంచాయతీ పెట్టి కలిసి ఉండాలని చెప్పినప్పటికీ వారి మాటను యాకయ్య ఖాతరు చేయలేదు. బాధిత మహిళ కోర్టును ఆశ్రయించింది. ఆదివారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలోని సొంతింటికి భార్య, కుమార్తె మానసలు వెళ్లారు. మమ్మల్ని ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఆగ్రహానికి గురైన యాకయ్య నువ్వు భార్య కాదని, ఆ కుమార్తె నాకు పుట్టలేదని దురుసుగా మాట్లాడాడు. ఇంట్లో నుంచి గెంటేశాడు. యాకయ్యకు అండగా మరికొందరు వచ్చి బూతులు తిట్టి గాయపరిచారు. కన్నీటి పర్యంతమైన భార్య, కుమార్తెలు సానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చి వారికి జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు.

కౌలు రైతు పంట క్షేత్రాలపై విధ్వంసం..!

పత్తి మిర్చి పంటలను దున్నేసిన దుండగులు

రూ. 2 లక్షలకు పైగా ఆస్తి నష్టం

పోలీసులకు బాధిత కౌలు రైతు ఫిర్యాదు



నవతెలంగాణ-మరిపెడ

కౌలు రైతు పంట క్షేత్రాలను ట్రాక్టర్లతో విధ్వంసం సృష్టించారు. పత్తి, మిరప పంటలను దున్నేసి కోళ్ల ఫారం షెడ్‌ను ధ్వంసం చేశారు. పత్తి బస్తాలు. నాటు కోళ్లను ఎత్తుకెళ్లారు. సుమారు రూ.2 లక్షలకు పైగా ఆస్తిని నష్టపరిచారు. ఈసంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామ శివారులో చోటు చేసుకోగా ఆలస్యంగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. రాంపురం గ్రామానికి చెందిన కౌలు రైతు కుంచెపు లింగయ్య ఓ ఆసామి వద్ద 18 ఎకరాలు కౌలుకు తీసుకుని 6 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నాడు. ఇందులో ప్రతీ ఏడాది పత్తి, వరి, మిర్చి తోటతో పాటు నాటు కోళ్ల ఫారం నడుపుకుంటూ కుటుంబ జీవనాన్ని వెల్లదీసుకుంటున్నాడు. ఈక్రమంలో రాంపురం గ్రామానికి చెందిన వెళ్ళి వెంకటేశ్వర్లు, అతని అల్లుడు అయిన చౌగాని సతీష్ మరికొంత మంది వారి అనుచరులతో రెండు ట్రాక్టర్ల ద్వారా ఆదివారం అర్ధరాత్రి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి అక్కడ నానా బీభత్సం సృష్టించారు. రెండు ఎకరాల పత్తి పంటను, 20 గుంటల మిర్చితోటను పూర్తిగా డోజర్‌తో దున్నేశారు. అంతటితో ఆగకుండా కోళ్ల ఫారం షెడ్డు, నివాసం ఉంటున్న షెడ్డును ధ్వంసం చేసి 45 కోళ్ళు, 7 క్వింటాళ్ల పత్తి బస్తాలను ట్రాక్టర్‌లో ఎత్తుకెళ్లారు. అక్కడే ఉన్న 50 మోపుల గడ్డివాముకు నిప్పుపెట్టారు. కంప్యూటర్ కాంట, పురుగు మందు పిచికారీ చేసే చేతి పంపును కూడా వదలకుండా ధ్వంసం చేశారు. ఈసంఘటనలో సుమారు రూ.2 లక్షలకు పైగా ఆస్తి నష్టం చేశారని బాధిత రైతు లింగయ్య బోరున విలపించాడు. ఈ విషయాన్ని మరునాడు శనివారం మరిపెడ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై ఫిర్యాదు చేసినట్లు కౌలు రైతు లింగయ్య తెలిపాడు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి

నవతెలంగాణ-బయ్యారం:

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం ఆదివారం మండల కేంద్రంలో గంగరబోయిన రాజు అధ్యక్షతన జరిగింది. ఈకౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని 2024-25 సభ్యత్వాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ శతాబ్ది ఉత్సవాలను వాడవాడనా, గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కూడా పేద ప్రజల సమస్యలపై ఈదేశంలో మతోన్మాదులకు వ్యతిరేకంగా మత విశ్వాసాలను రెచ్చగొడుతున్న బిజెపి విధానాలను తిప్పికొడుతూ అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. మండల కేంద్రంలో బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని చెప్పి ఉమ్మడి వరంగల్ జిల్లా మొత్తం పాదయాత్ర చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదే విధంగా ఈప్రాంతంలో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఉద్యమాలు నిర్వహించడం జరిగిందదన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, కళింగ రెడ్డి, మందనపు రాజు, మేకరబోయిన శ్రీను, బిచ్చు, వీరన్న, కాంతి, శ్రీను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళపై అడవి పంది దాడి

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని బత్తుల పల్లి గ్రామంలో మొక్కజొన్న చేనులో మహిళా రైతు గాధర్ల సమ్మక్క కంకులు విరుస్తుండగా ఆమెపై అడవి పంది దాడి చేయగా గాయాలపాలైంది. మొక్కజొన్న చేనులతో పాటు పంట పొలాల్లో అడవి పందులు పిల్లలు చేసే ఉండే అవకాశం ఉంది కాబట్టి గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ లేక రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కొత్తగూడ గంగారం మండలాల సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ మండలం నుండి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు ఉన్నప్పటికీ నేటికీ మండల సెంటర్‌లో మార్కెట్ ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని లేనిఎడల ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా మండల సెంటర్‌లో వెంటనే ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్‌ను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు, నాయకులు గొంది సమ్మన్న, కంగాల పాపన్న, రాజబోయిన రాజు, కొమ్మన్న, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.